


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 70 | మంగళవారం 28 - 10 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 70 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 28 TUESDAY OCTOBER 2025 PAGES : 8 Rs :2-00


# విపత్తును సమర్థంగా ఎదుర్కోనేలా సహాయక చర్యలకు సంసిద్ధంగా ఉన్నాం.. కొలుసు పార్థసారథి

- గర్భిణులపై ప్రత్యేక దృష్టి సారించి యుద్ధ ప్రాతిపదికన తరలించాలి
- తుపాను తగ్గేవరకు మత్స్యకారులను సముద్రంలోకి అనుమతించవద్దు
- అవసరమైన ఔషధాలను సిద్ధంగా ఉంచుకోవాలి
- సాగుచేసిన పంటలకు నష్టం తగ్గించేలా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి







రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 27 : మొంథా తుపాను ప్రభావం దాటికి ప్రాణ నష్టం జరగకుండా, ఆస్తి నష్టం తగ్గించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తుపాను ప్రభావంపై జిల్లా అధికారులతో కమాండ్ కంట్రోల్ రూమ్ లో సోమవారం ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు. తుపాను విపత్తుని ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని మంత్రి చెప్పారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసముండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ముఖ్యంగా గర్భిణులపై ప్రత్యేక దృష్టి సారించి యుద్ధ ప్రాతిపదికన తరలించాలన్నారు. తుపాను తగ్గేవరకు మత్స్యకారులను సముద్రంలోకి అనుమతించవద్దన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రాణ నష్టం జరగకుండా ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీక్షణ సమావేశం ద్వారా పరిస్థితులను సమీక్షిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించిన విషయాలను వివరించారు. చెరువులు, పంట కాల్వలు నిండి పంట పొలాల్లోకి నీరు చేరి జిల్లాలో నష్టం పెరిగే అవకాశం ఉందన్నారు. కల్వర్టుల వద్ద నీటి నిల్వలు తగ్గించాలన్నారు. వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని, వైద్య శిబిరాలు అత్యంత వేగంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవసరమైన ఔషధాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. నీట మునిగే గ్రామాలలో అధికారులు, సిబ్బందిని నియమించాలన్నారు. రహదారులపై చెట్లు కూలితే తక్షణమే వాటిని తొలగించి, రాకపోకలను పునరుద్ధరించాలన్నారు. విద్యుత్ స్తంభాలు కూలితే వాటిని తక్షణమే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలవారు సురక్షిత ప్రాంతాలకు రాకుండా మొరాయిస్తే బలవంతంగా తరలించాలన్నారు. జిల్లాలో సాగుచేసిన పంటలకు నష్టం తగ్గించేలా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాంతాలలో వర్షం నీరు నిల్వ లేకుండా మురికి కాల్వలను శుభ్రం చేయాలన్నారు. పశువులకు ప్రాణ నష్టం జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డీజీ సెట్లు, విద్యుత్ కండక్టర్లు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ దీపాలు, కూరగాయలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పునరావాస కేంద్రాలు వేగంగా ఏర్పాటు చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి వేణు గోపాల్ రెడ్డి తెలిపారు. మురుగు నీరు ప్రవాహం దిగువకు వెళ్లడానికి ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుపానును ఎదుర్కోడానికి యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ప్రజలకు సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మొంథా తుపాను ప్రభావంతో రాష్ట్ర విపత్తుల నివారణ సంస్థ బాపట్ల జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. 28వ తేదీ రాత్రికి కోనసీమ వద్ద తుపాను తీరందాటనుందన్నారు. 70 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో 944 ఆవాస ప్రాంతాలు ఉండగా, 673 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 1,073 గదులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. చెరువులు, వాగులవద్ద ఎవరూ వెళ్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకున్నామన్నారు. మంగళవారం 80 నుంచి 100 ఎంఎం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. అత్యధిక వర్షపాతం నమోదు కానున్నదని, 20 మండలాలు నీటమునిగే అవకాశం ఉన్నట్లు ఇస్రో నుంచి అధికారికంగా సమాచారం అందిందన్నారు. మూడు రోజులు పాటు విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చామన్నారు. 24 గంటల పాటు యంత్రాంగం అందుబాటులోనే ఉండి, పని చేస్తున్నట్లు తెలిపారు. విపత్తును సమర్థంగా ఎదుర్కోనేలా సహాయక చర్యలకు సంసిద్ధంగా ఉన్నామని కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 340 జెసిబి యంత్రాలు, 42 క్రేన్ లు, 315 చెట్లు కోత యంత్రాలు, 885 ట్రాక్టర్లు, 241 వాటర్ ట్యాంకర్లు, 434 మోటార్లు, 329 జనరేటర్లు, 2,283 బోట్లు సిద్ధంగా ఉంచామన్నారు. అలాగే 446 టెలికాం టవర్స్ నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. 444 తుపాను షెల్టర్లు ఉన్నాయని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలను తరలించడానికి ఒక మండలానికి మూడు చొప్పున ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. 40 చెరువులు ఉండగా, అందులో తొమ్మిది చెరువులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. కార్తీకమాసం అయినప్పటికీ తుపాను ప్రకటనతో బీచ్ లన్ని మూత వేశామన్నారు. ప్రాణ నష్టం జరగకుండా పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు తెలిపారు. జిల్లాలో ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, క్విక్ రెస్పాన్స్ బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు. బీచ్ లను తాత్కాలికంగా మూత వేసినట్లు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశామన్నారు. రహదారులపై వర్షం నీరు ప్రవహించే ప్రాంతాలను గుర్తించి ట్రాఫిక్ దారి మళ్లించే ఏర్పాట్లు చేశామన్నారు. పునరావాస కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులను ఏర్పాటు చేశామన్నారు.

## 'మొంథా' ముంచుకొస్తోంది...

# మంత్రి నారా లోకేశ్‌కు కీలక బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబు



- ☞ బంగాళాఖాతంలో మొంథా తుపాను: ఏపీ తీరం దిశగా పయనం
- ☞ సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష: పీఎంవో కార్యాలయంతో సమన్వయం చేసుకునే బాధ్యతలు లోకేశ్ కు అప్పగింత

అమరావతి: మొంథా తుఫాన్ రూపంలో ముంచుకొస్తున్న పెను విపత్తును ఎదుర్కొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సర్వసన్నద్ధమవుతోంది. సహాయక చర్యలను మరింత సమర్థంగా, వేగంగా చేపట్టే క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు... మంత్రి నారా లోకేశ్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. తుపాను సహాయక చర్యలకు సంబంధించి ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో)తో సమన్వయం చేసుకునే గురుతర బాధ్యతను లోకేశ్‌కు కేటాయించారు. కేంద్రం నుంచి అవసరమైన సహాయాన్ని ఎప్పటికప్పుడు రాబట్టడం, రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రానికి నివేదించడం వంటి అంశాలను లోకేశ్ పర్యవేక్షించనున్నారు. అదే సమయంలో క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించి సమన్వయం చేయనున్నారు.

**గంట గంటకూ ప్రజలకు సమాచారం**

సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మొంథా తుపానుపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తుపాను సమయంలో ఒక్క ప్రాణం కూడా పోకూడదని, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం కావాలని ఆయన స్పష్టం చేశారు. తుఫాన్ కదలికలు, తాజా పరిస్థితులపై ప్రజలకు ఎప్పటికప్పుడు రియల్ టైమ్‌లో సమాచారం అందించాలని ఆదేశించారు. మంగళవారం ఉదయం నుంచి ప్రతీ గంటకూ ఒక బులిటెన్ విడుదల చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. సమాచార వ్యవస్థకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసేందుకు శాటిలైట్ ఫోన్లు వాడాలని, అవసరమైన చోట ప్రత్యేకంగా మొబైల్ టవర్లు ఏర్పాటు చేయాలని నిర్దేశించారు.తుపాను ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న 2,707 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. 110 మండలాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడితే, పవర్ బ్యాకప్ కోసం 3,211 జెనరేటర్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. సముద్ర తీర ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించాలని, వారికి 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని స్పష్టం చేశారు.


**అతి భారీ వర్షాలకు అవకాశం**

ప్రస్తుతం కాకినాడకు 680 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్న మొంథా తుపాను, గంటకు 16 కిలోమీటర్ల వేగంతో తీరం వైపు దూసుకొస్తోందని అధికారులు సీఎంకు వివరించారు. దీని ప్రభావంతో ఇప్పటికే కోస్తాంధ్రలో వర్షాలు మొదలయ్యాయని, మంగళవారం కృష్ణా జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనూ భారీ వర్షాలు పడొచ్చని అంచనా వేశారు. మంగళవారం రాత్రికి తుపాను తీరానికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించామని, సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులందరినీ వెనక్కి రప్పించామని తెలిపారు.

**అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తం**

ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, అగ్నిమాపక సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. రహదారులు దెబ్బతిన్నా, విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలినా వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు అవసరమైన యంత్రాంగం, సామగ్రిని సిద్ధం చేయాలన్నారు. తుఫాన్ అనంతరం పారిశుధ్య లోపంతో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతల కోసం 108, 104 వాహనాలను అందుబాటులో ఉంచాలని, అన్ని పీహెచ్‌సీల్లో యాంటీ స్నేక్ వెనోమ్, యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్లు ఉండేలా చూడాలన్నారు. పంట నష్టం జరగకుండా రైతులకు టార్పాలిన్లు పంపిణీ చేయాలని, పశుసంపదను కాపాడాలని చెప్పారు.గతంలో వచ్చిన తిత్లీ, హుద్‌హుద్ వంటి తుపాన్ల అనుభవాన్ని పాఠంగా తీసుకుని పనిచేయాలని అధికారులకు సూచించారు. విధుల్లో అలసత్వం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీం సీరియస్... అన్ని రాష్ట్రాలకు నోటీసులు



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. పోలీసులు, న్యాయాధికారులమంటూ నకిలీ కోర్టు పత్రాలతో పౌరులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న మోసాలపై దాఖలైన కేసును సుమోటోగా విచారణకు స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం, సోమవారం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది.జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు విచారణ చేపట్టింది. ఈ తరహా మోసాలకు సంబంధించి తమ పరిధిలో నమోదైన ప్రథమ సమాచార నివేదికల (ఎఫ్ఐఆర్) వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. "దేశవ్యాప్తంగా ఒకేరీతిలో దర్యాప్తు జరిగేలా చూసేందుకు రాష్ట్రాలకు నోటీసులు జారీ చేస్తున్నాం" అని ధర్మాసనం స్పష్టం చేసింది.ఈ 'డిజిటల్ అరెస్ట్' మోసాలు కేవలం దేశవ్యాప్తంగానే కాకుండా, దేశ సరిహద్దులు దాటి కూడా జరుగుతున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. అందుకే ఈ కేసుల దర్యాప్తును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి అప్పగించేందుకు మొగ్గు చూపుతున్నట్లు సూచించింది.కేంద్ర ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఇలాంటి అనేక కేసులను సీబీఐ ఇప్పటికే దర్యాప్తు చేస్తోందని, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సైబర్ క్రైమ్ విభాగం సాంకేతిక సహకారం అందిస్తోందని కోర్టుకు తెలిపారు. అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి మాట్లాడుతూ, ఈ మోసాల వెనుక ఉన్న మనీలాండరింగ్ ముఠాలు భారత్ బయట నుంచి, ముఖ్యంగా మయన్మార్, థాయ్‌లాండ్ వంటి దేశాల నుంచి పనిచేస్తున్నాయని వివరించారు.విచారణ

# 'ఎస్ఐఆర్'పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన




అమరావతి: ఎస్ఐఆర్ పై కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం కీలక ప్రకటన చేసింది. బీహార్‌లో ఎస్ఐఆర్ విజయవంతమైందని, మరో 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో దీనిని నిర్వహించబోతున్నామని తెలిపింది. ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మాట్లాడుతూ, రెండో దశ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను త్వరలో చేపట్టనున్నామని వెల్లడించారు.1951 నుంచి 2004 వరకు ఎనిమిదిసార్లు ఎస్ఐఆర్ నిర్వహించారని అన్నారు. 21 ఏళ్ల కిందట ఓటర్ల జాబితా సవరణ జరిగిందని గుర్తు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా నకిలీ ఓట్లు, అక్రమ వలసదారులు, చనిపోయిన, బదిలీ చేయబడిన ఓటర్లను తొలగించినట్లు వెల్లడించారు. ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా సవరణ తప్పనిసరి అని స్పష్టం చేశారు.బీహార్‌లో 7.5 కోట్ల మందితో ఎస్ఐఆర్ విజయవంతంగా పూర్తయిందని అన్నారు. బీహార్‌లో ఈ ప్రక్రియపై ఎవరూ అభ్యంతరాలు చెప్పలేదని తెలియజేశారు. రెండో దశలోనూ ప్రతి ఇంటికి మూడుసార్లు వెళ్లి ఓటరుపై నిర్ధారణ

# ప్రజలకు ప్రభుత్వము అండగా ఉంటుంది..... మాల కొండయ్య

## అత్యవసర పని ఉంటేనే ప్రజలు బయటకు రావాలి ... కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (చీరాల) అక్టోబర్ 27 : రాబోయే రెండు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని ఏమైనా అత్యవసర పని ఉంటేనే ఇండ్ల నుండి ప్రజలు బయటకు రావాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల లో బాగంగా చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, చీరాల నియోజకవర్గం ఎమ్మెల్యే యం.మాల కొండయ్య తో కలసి మున్సిపల్ కార్యాలయాన్ని, మున్సిపాలిటీ పరిధిలోని 31 వ వార్డు రోశయ్య కాలనీ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దండుపాలెం వద్ద లోతట్టు ప్రాంతంలో ఉన్న నీటిని మోటార్ ద్వారా తొలగించే ప్రాంతాన్ని, వైకుంఠ పురం గ్రామం నందు ఉన్న రేషన్ షాప్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ రాబోయే రెండు రోజులు జిల్లా లో భారీ గా ఈదురుగాలులు తో కూడిన భారీ వర్షం కురుస్తాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అత్యవసర పని ఉంటేనే ఇండ్ల నుండి బయటకు రావాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో లోతట్టు ప్రాంతంలో ఉన్న రోశయ్య కాలనీలో నీరు నిలువున్న ప్రాంతాన్ని, నీటిని మోటార్ల ద్వారా తొలగిస్తున్న ప్రాంతాన్ని సంబంధించిన ప్రజలందరూ మీ ప్రతి ముఖ్యమైన వ్యాల్యూ కలిగిన వస్తువులను తీసుకొని రిలీఫ్ కేంద్రాల్లో ఉండాలని సూచించారు. రోశయ్య కాలానికి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు అధికారుల కు సహకరించాలన్నారు.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఆరోగ్య కేంద్రాల లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని,డాక్టర్లు సిబ్బంది అందురు కూడా 24 గంటలు ఆరోగ్య కేంద్రంలోనే ఉండాలన్నారు.ఈ సచివాలయంలో పరిధిలో ఉన్న గర్భవతులని గుర్తించి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని డాక్టర్ ను ఆదేశించారు. వైకుంఠ పురం గ్రామంలో ఉన్న రేషన్ షాప్ ను పరిశీలించి మీ పరిధిలోని రేషన్ కార్డు కలిగిన అందరికి బియ్యం తో పాటుగా నిత్యావసర వస్తువులు వెంటనే పంపినిచేయలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ మద్య కోస్తా జిల్లా ల పై తుఫాన్ ప్రభావం ఉందని తెలిపారు. బాపట్ల జిల్లాలోని చీరాల పట్టణం రెడ్ అలెర్ట్ ఉంది,ఈరోజు దాదాపు 30 యం యం ఉంది రేపు వంద యం యం ఉంటుందని తెలిపారు. ప్రట్టణం లోని లోతట్టు ప్రాంతాలలో ఉన్న కాలనీ ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందని,ఇక్కడ అన్ని సదుపాయాలు తో పాటు మంచి భోజనం పెట్టడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్పీ,జిల్లా ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ తుఫాను వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వము జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్,ఎస్పీ గారు జిల్లా మొత్తంన్ని యూనిట్ తీసుకొని పెద్ద ఎత్తున జిల్లాలో సహాయక చర్యలు తీసుకున్నారని తెలిపారు. అధికారులను ప్రజా ప్రతినిధుల ను అలెర్ట్ చేయడం జరిగిందని, అధికారులు ప్రజా ప్రతినిధులు కలసి సమస్యల ఉన్న ప్రాంతాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. అధికారులు ఏ క్కడ ఎక్కడ ఎలాంటి ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎలాంటి సమస్యను ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం మొత్తం సిద్ధంగా ఉందని ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. భారీ వర్షాల వల్ల ప్రమాదకరం ఉందని ప్రభుత్వ ము తెలియజేసిన ప్రజలు చాలా మంది పునరావాస కేంద్రాలకు రావడం లేదని.మీకు సంబంధించి విలువైన వస్తువు కూడా మీతో పాటు తీసుకొనిరావచ్చునని తెలిపారు. చీరాల రెడ్ అలర్ట్ లో ఉందంటే గతం లో జరిగినటువంటి అన్ని సందర్భంగా గుర్తు చేసుకొని మళ్ళీ అలాంటి సందర్భా లు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ రసీద్, తహసీల్దార్ గోపికృష్ణ, ఎంపిడిఓ,మున్సిపల్ అధికారులు ,మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు. చౌక దుకాణాల వద్ద నిత్యవసర సరుకుల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్ భావన తెలిపారు. అలాగే పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. కూరగాయలు, ఆకు కూరలు సమస్య రాకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. నిరాశ్రయులైన





బాధితులకు బియ్యం, పంచదార, పప్పు పంపిణీ చేయడానికి



అవసరమైన సరుకులు సిద్ధంగా ఉంచామన్నారు. ఈ సమావేశంలో బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపానును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

- ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు, రైతులను అప్రమత్తం చేయండి
- రెవిన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి
- రెవిన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులకు ఎమ్మెల్యే ఏలూరి ఆదేశం
- ప్రాణ నష్టం లేకుండా రక్షణ చర్యలు చేపట్టండి
- బర్లీ పొగాకు రైతులు అప్రమత్తంగా ఉండాలి

రాయల్ జర్నలిజం (పర్చూరు) అక్టోబర్ 27 : మొంథా తుపాను నేపథ్యంలో ఏవైనా పరిస్థితులు తలెత్తినా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశించారు. సోమవారం రాత్రి ఆయన తాసిల్దార్లు మరియు విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తో తుఫాను ప్రభావంపై ఎమ్మెల్యే ఏలూరి చర్చించారు.తుపాను ప్రభావిత మండలాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల భద్రతకే ప్రాధాన్యం ం పునరావాస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లుఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ తుపాను కారణంగా ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. కారంచేడు పునరావాస కేంద్రం ఆహారం, త్రాగునీరు, వైద్యసేవలు, విద్యుత్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.పునరావాస కేంద్రాలకు వెళ్లిన ప్రజల ఇళ్ల భద్రతను కూడా పోలీస్ విభాగం పర్యవేక్షించాలన్నారు. తుపాను సమయంలో రెవిన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు.ముంపు ప్రాంతాల్లో భద్రత చర్యలను పర్యవేక్షించడంలో రెవిన్యూ అధికారులు ముందుండాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు మార్గనిర్దేశం చేసి పొలాల్లో నిల్వ ఉన్న పంటలను రక్షించేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు.

**పొగాకు రైతులకు ప్రత్యేక సూచనలు**

బర్లీ పొగాకు రైతులు తమ నిల్వలను కాపాడుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.తుపాను కారణంగా తేమ, గాలుల ప్రభావం పొగాకు నిల్వల నాణ్యతపై ప్రభావం చూపే అవకాశం ఉందని గుర్తు చేశారు.వాతావరణ విభాగం హెచ్చరికలను పరిగణనలోకి తీసుకొని రైతులు వెంటనే పంటలు, నిల్వలు సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. మండెలపై పట్టాలను కట్టుదిట్టం చేయాలన్నారు.


**లో లెవెల్ బ్రిడ్జిల వద్ద అప్రమత్తం**

ముంపు ప్రమాదం ఉన్న రహదారులు, బ్రిడ్జిల వద్ద పర్యవేక్షణ పెంచాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఇంకొల్లు, పర్చూరు, యద్దనపూడి, కారంచేడు, మార్టూరు మండలాల్లో తుపాను ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు.ఈ ప్రాంతాల్లోని లో లెవెల్ బ్రిడ్జిల వద్ద వాహన రాకపోకలు నియంత్రణలో ఉంచాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**మత్స్యకార గ్రామాలకు హెచ్చరిక**

తుపాను తీవ్రత కారణంగా మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లరాదని హెచ్చరించారు.మత్స్యశాఖ అధికారులు గ్రామాల వారీగా పర్యటించి మత్స్యకారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.వారి పడవలు, బోట్లు నష్టం చెందకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

**శానిటేషన్‌పై దృష్టి**



తుపాను సమయంలో వర్షపునీటి వల్ల కలుషిత పరిస్థితులు ఏర్పడకుండా శానిటేషన్ విభాగం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో కేంద్రాల్లో చెత్త తొలగింపు, డ్రైనేజ్ శుభ్రపరిచే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

**ఏలూరి సూచనలతో అధికారులు అలర్ట్**

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రతి మండల తాసిల్దారు, సర్కిల్ ఇన్స్పెక్టర్, వ్యవసాయాధికారి తుపాను పరిణామాలపై సమన్వయం చేసుకుంటున్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటల కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు.

# తుపానుకు ప్రాణ నష్టం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి




రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 27 : మొంథా తుపాను ప్రభావం దాటికి లో తట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా యుద్ధ ప్రాతిపదికన పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా అధికారులకు సోమవారం వీక్షణ సమావేశం ద్వారా ఆయన పలు సూచనలు చేశారు. తుపానుకు ప్రాణ నష్టం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. స్థిరమైన నిబంధనలు అనుసరించి కేంద్రాలు నడపాలన్నారు. ఐదు నియోజకవర్గాలలోని 944 నివాస ప్రాంతాలలో లో తట్టు ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలలోని వారి కొరకు ప్రభుత్వ పాఠశాలలను పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేయాలన్నారు. లో తట్టు ప్రాంతాల్లో 1,547 మంది గర్భిణీలు, బాలింతలను గుర్తించామని, తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. అత్యవసర పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా అధిక వర్షాలు కురిసే జిల్లాలోని 20 మండలాలకు బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కొక్క మండలానికి మూడు చొప్పున మొత్తం 60 బస్సులను మండల కేంద్రాలలో సిద్ధంగా ఉంచాలన్నారు. సచివాలయాల వద్ద జెసిబి యంత్రాలు, చెట్లు పడితే తొలగించడానికి కోత యంత్రాలను సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లాలోని 455 మొబైల్ ఫోన్ టవర్స్, సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంచాలన్నారు. అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో డ్రోన్లు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్ భావన, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం గా వహిస్తే కఠిన చర్యలు తప్పవు ... కలెక్టర్ వినోద్ కుమార్

రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 27 : మొంథా తుఫాన్ పట్ల వచ్చే రాబోయ్యే రెండు రోజులు అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన, చీరాల ఆర్డీవో కార్యాలయం నుండి తుపాను ప్రభావంపై జిల్లాలో ముందస్తు చర్యల గురించి ఆయన లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, మండల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామ-వార్డు సచివాలయ సిబ్బందితో పాటు వివిధ శాఖల జిల్లా మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. రేపల్లె ఆర్డీవో కార్యాలయం నుండి స్పెషల్ సీనియర్ ఐఏఎస్ అధికారి ఎం. వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. తుఫాన్ పై అశ్రద్ధ



వహించరాదని, అధికారులు అలర్ట్ గా ఉండాలన్నారు. ప్రతి రిలీఫ్ సెంటర్ లో ప్రజలకు నాణ్యమైన భోజనం అందిచలన్నారు. సోషల్ మీడియా లో వచ్చే పుకార్లను నమోద్దని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ మాట్లాడుతూ తుపాను ప్రభావం ఈ నెల 28, 29 తేదీల్లో అధికంగా ఉండే అవకాశం ఉందని పేర్కొంటూ, ప్రజలు అప్రమత్తంగా ఉండి, అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. నియోజకవర్గ స్పెషల్ అధికారులు యాక్షన్ ప్లాన్ అమలు అయ్యే విదంగా చూడాలన్నారు. ప్రభుత్వ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం గా వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.


# ప్రజా ఆరోగ్య భద్రతపై జిజిహెచ్ సూపరింటెండెంట్ లావణ్య కుమారి దృష్టి..



కాకినాడ,: రాబోయే మంథా తుఫాను నేపథ్యంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ముందస్తు జాగ్రత్త చర్యలు వేగంగా చేపట్టారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా క్టర్ ఎస్. లావణ్య కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన చర్యలు ఉత్తమ ఫలితాలకు దోహదం చేశాయి.డిప్యూటీ కలెక్టర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్ పర్యవేక్షణలో సమర్థవంతంగా అమలయ్యాయి. ఆసుపత్రి పరిధిలో సడలిపోయిన విద్యుత్ వైర్లను గుర్తించి, వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందితో మరమ్మతులు చేయించడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించారు. వర్షం కారణంగా నిల్వ నీరు ఏర్పడిన ప్రదేశాలను గుర్తించి, మోటార్ పంప్ల సాయంతో నీటిని పూర్తిగా తొలగించారు. రోగులు, సిబ్బందికి ప్రమాదం కలిగించే హోర్డింగ్స్, బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించడం ద్వారా ఆసుపత్రి ప్రాంగణాన్ని సురక్షితంగా మార్చారు. అదేవిధంగా వర్షం, గాలులతో సంభవించే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, రోగులను సురక్షితమైన వార్డులకు తరలించే చర్యలు తీసుకున్నారు. తుఫాను ప్రభావం సమయంలో రోగుల భద్రతకు ఎలాంటి ఆటంకం లేకుండా ఉండేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులు స్పష్టం చేశారు.

# మొంథా తుపాను ముప్పు.. తెలంగాణలో అత్యంత భారీ వర్షాలు, నాలుగు జిల్లాలకు రెడ్ ఎలర్ట్

హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుపాను తెలుగు రాష్ట్రాలను వణికించేందుకు సిద్ధమవుతోంది. ఇది అతి తీవ్ర తుపానుగా మారి, మంగళవారం రాత్రి కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుపాను తెలుగు రాష్ట్రాలను వణికించేందుకు సిద్ధమవుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం మరింత బలపడి, అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉన్నట్టు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) హెచ్చరికలు జారీ చేసింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. ఈ వాయుగుండం పోర్టుబ్లెయిర్‌కు 670 కి.మీ., చెన్నైకు 720 కి.మీ., కాకినాడకు 780 కి.మీ., విశాఖపట్నానికి 790 కి.మీ., గోపాలపూర్‌కు (ఒడిశా) 900 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది సోమవారం (ఈరోజు) ఉదయంలోగా నైరుతి, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తుపానుగా బలపడనుంది. ఐఎండీ అంచనా ప్రకారం.. మొంథా తుపాను మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారి, అదే రోజు రాత్రికి ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు గరిష్ఠంగా 90–110 కి.మీ. వేగంతో ప్రచండ గాలులు వీయనున్నాయి. తుపాను తీవ్రత మంగళవారం దాదాపు 12 గంటలపాటు కొనసాగి, ఆ తర్వాత బలహీనపడొచ్చని వాతావరణ శాఖ పేర్కొంది.మొంథా తుపాను ప్రభావం కారణంగా రాబోయే రెండు రోజులు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. మంగళ, బుధవారాల్లో గరిష్ఠంగా గంటకు 110 కి.మీ. వేగంతో గాలులు వీయొచ్చని తెలిపింది. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు.ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు.కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, ఖమ్మం, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. మిగిలిన జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బుధవారం నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయన్నారు. మిగిలిన జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదని.. అనవసర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటలు, ఇతర వ్యవసాయ




ఉత్పత్తులను రైతులు సురక్షిత ప్రాంతాలకు తరలించాలి లేదా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# అదృష్టం వరించేదెవరికో.. 2,620 మద్యం షాపులకు లక్కీ డ్రా..




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో 2025–27 కాలానికి గాను 2,620 మద్యం షాపుల లైసెన్సుల కోసం 95,137 దరఖాస్తులు వచ్చాయి. ఈ భారీ స్పందనతో.. ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ జిల్లాల వారీగా 34 కేంద్రాలలో కలెక్టర్ల చేతుల మీదుగా లక్కీ డ్రా ద్వారా లైసెన్సుదారులను ఎంపిక చేయనున్నట్లు ప్రకటించారు. హైకోర్టు అనుమతి రావడంతో, ఎలాంటి అసౌకర్యాలు లేకుండా డ్రా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్త మద్యం దుకాణాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. తెలంగాణ రాష్ట్రంలో మద్యం దుకాణాల నియామక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం దుకాణాలకు లక్కీ డ్రా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా ఈ డ్రా ప్రక్రియ జరగనుంది. మద్యం షాపుల డ్రాకు తెలంగాణ హైకోర్టు కూడా అనుమతి ఇవ్వడంతో.. ఈ ప్రక్రియకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి.ఈసారి మద్యం దుకాణాల టెండర్లకు రికార్డు స్థాయిలో దరఖాస్తులు వచ్చాయి. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని అందించింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 2,620 దుకాణాలకు గాను ఏకంగా 95,137 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దరఖాస్తుకు ప్రభుత్వం రూ. 3 లక్షల నాన్–రిఫండబుల్ ఫీజును వసూలు చేసింది. ఈ రికార్డు స్థాయి దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి దాదాపు రూ.2854.11 కోట్లు ఆదాయం వచ్చింది. 2023 సంవత్సరంలో దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలు ఉండగా.. లక్షా 32 వేలకుపైగా దరఖాస్తులు వచ్చి రూ.2,640 కోట్లు ఆదాయం వచ్చింది. ఈ సారి దరఖాస్తుల సంఖ్య తగ్గినా ఫీజు ఎక్కువగా ఉండటంతో.. గతం కంటే కూడా ఈసారి అదాయం ఎక్కువగానే సమకూరింది. హైదరాబాద్ , గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో పోటీ తీవ్రంగా ఉంది. ఎక్కువ జనాభా, విస్తృత మార్కెట్ కారణంగా ఇక్కడ డిమాండ్ ఎక్కువగా ఉంది. జీహెచ్ఎంసీ పరిధిలోని 639 షాపులకు గాను ఏకంగా 34,958 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ. 1,048.74 కోట్ల ఆదాయం లభించింది. హైదరాబాద్ లో 80 లిక్కర్ షాపులకు 3,201 దరఖాస్తులు వచ్చాయి.సికింద్రాబాద్ ప్రాంతంలోని 99 షాపులకు 3,022 మంది దరఖాస్తు చేసుకున్నారు. కేవలం జంట నగరాల నుంచే రూ. 186.69 కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరింది. ఎక్కువగా రంగారెడ్డి జిల్లా పరిధి లో మొత్తం 29,420 దరఖాస్తులు రాగా.. అతి తక్కువగా ఆదిలాబాద్ డివిజన్ పరిధిలో వచ్చాయి. ఎక్సైజ్ శాఖ అధికారులు అన్ని జిల్లాల కలెక్టర్ల పర్యవేక్షణలో పారదర్శ కతతో లక్కీ డ్రా నిర్వహించి, కొత్త మద్యం దుకాణాల యజమానులను ప్రకటించనున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అలర్ట్.. బిల్లుల చెల్లింపుల్లో కీలక మార్పులు..

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు అందించే రూ. 5 లక్షల ఆర్థిక సహాయం చెల్లింపుల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేసినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మార్పులు పరిపాలనా సౌలభ్యం కోసమేనని ఆయన స్పష్టం చేశారు. స్లాబ్ వేసిన తర్వాత చెల్లించే మూడో విడత మొత్తంలో.. జాతీయ ఉపాధి హామీ పథకం కింద లభించే 90 పనిదినాల వేతనం, మరుగుదొడ్ల నిర్మాణం నిధులను అనుసంధానం చేయడం జరిగింది. ఇకపై.. స్లాబ్ పూర్తయ్యాక లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ. 1,60,000 జమ అవుతుంది.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఇందిరమ్మ ఇళ్ల పథకం' లబ్ధిదారులకు అందించే రూ. 5 లక్షల ఆర్థిక సహాయం చెల్లింపుల ప్రక్రియలో స్వల్ప మార్పులు చేసినట్లు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. మొత్తం మంజూరు చేసే మొత్తంలో ఎలాంటి మార్పు ఉండదని, కేవలం విడుదల చేసే షెడ్యూల్‌లో మాత్రమే ఈ మార్పులు చేశామని మంత్రి స్పష్టం చేశారు.ఈ చెల్లింపుల షెడ్యూల్‌లో మార్పు చేయడానికి ప్రధాన కారణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని జాతీయ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయడం. ఇళ్ల నిర్మాణంలో భాగంగా 90 పని దినాల వేతనం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం కేటాయించిన నిధులను కూడా లబ్ధిదారులకు అందించడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఉపాధి హామీ పథకం ద్వారా లభించే ఈ అదనపు ప్రయోజనం (90 రోజుల పనిదినాల మొత్తం, మరుగుదొడ్డి నిర్మాణం నిమిత్తం నిర్దేశించిన మొత్తం) లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ అవుతుంది.ఈ నిధుల అనుసంధానం కారణంగా పరిపాలనా సౌలభ్యం కోసం చెల్లింపుల షెడ్యూల్‌లో మార్పు అనివార్యమైందని మంత్రి వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నాలుగు విడతలుగా బిల్లులు చెల్లిస్తున్నారు. మొదటి విడతలో భాగంగా.. బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తయిన తర్వాత రూ. 1,00,000 విడుదల అవుతుంది.

# తెలంగాణలోనే అతిపెద్ద గోశాల.. 100 ఎకరాలు, రూ. 157 కోట్లతో.. ఈ ప్రాంతంలోనే..

హైదరాబాద్: తెలంగాణలో అతిపెద్ద, ఆధునిక గోశాల నిర్మాణానికి మార్గం సుగమమైంది. హైదరాబాద్ శివారు రంగారెడ్డి జిల్లా ఎన్కేపల్లిలో వంద ఎకరాల ప్రభుత్వ భూమిలో రూ. 157 కోట్లతో ఈ ప్రాజెక్టును హెచ్ఎండీఏ చేపట్టింది. నిరాశ్రయంగా నగరంలో తిరుగుతున్న గోవులను అక్కడకు తరలించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద, ఆధునిక గోశాల నిర్మాణానికి మార్గం సుగమమైంది. హైదరాబాద్ శివారులోని మూసీ నది పరివాహక ప్రాంతాల్లో, నగరంలో సంచరించే నిరాదరణకు గురైన గోవులకు ఆశ్రయం కల్పించే లక్ష్యంతో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (%నవీణూ%)కి చెందిన హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. రంగారెడ్డి జిల్లా మెయినాబాద్ మండలం ఎన్కేపల్లి గ్రామ పరిధిలో ఈ గోశాలను వంద ఎకరాల సువిశాల ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేయనున్నారు. ఇటీవల ఈ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 157 కోట్లతో పాలనాపరమైన అనుమతులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో హెచ్ఎండీఏ అధికారులు పనులను వేగవంతం చేశారు. గోశాల నిర్మాణానికి



అవసరమైన స్థలాన్ని రెవెన్యూ అధికారులు ఇటీవల పూర్తిస్థాయిలో సర్వే చేసి, హద్దులు నిర్ణయించి, హెచ్ఎండీఏకు అధికారికంగా అప్పగించారు. ప్రస్తుతం అధికారులు భూమి చుట్టూ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేసి తదుపరి టెండర్ ప్రక్రియను చేపట్టారు. టెండర్ల ప్రక్రియ పూర్తవ్వగానే వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. ఈ వంద ఎకరాల ప్రభుత్వ భూమి గత కొన్నేళ్లుగా ఖాళీగా ఉండడంతో సుమారు 40 కుటుంబాలు దీనిపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాయి. ఈ నేపథ్యంలో గోశాల ఏర్పాటుకు వారికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు హెచ్ఎండీఏ మానవతా దృక్పథంతో వారికి తగిన హామీలను ఇచ్చింది.గోశాల ఏర్పాటు చేసే స్థలంలోనే నిరాశ్రయులైన ఆ 40 కుటుంబాలకు ఒక్కొక్కరికి 300 చదరపు గజాల స్థలాన్ని కేటాయించడానికి అంగీకరించింది. అంతేకాకుండా ప్రతి కుటుంబం నుంచి ఒకరికి ఔట్ సోర్సింగ్ కింద ఈ గోశాలలోనే ఉద్యోగం కల్పించి, వారికి జీవనోపాధి కల్పించే హామీ ఇచ్చారు. అధికారుల ఈ సానుకూల చర్యతో ఆ కుటుంబాలు సంతృప్తి చెంది, భూమిని హెచ్ఎండీఏకు అప్పగించారు. ఈ మెగా గోశాల నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ నగరంలో ఆవుల సంరక్షణ మెరుగుపడటంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది గోవులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన ఆశ్రయం లభించనుంది.

# ఏపీకి ఏకంగా రూ.1.47 లక్షల కోట్లతో మరో భారీ పరిశ్రమ.. ఆ జిల్లా దశ తిరిగింది.. వచ్చే నెలలో పక్కా

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌కు భారీ శుభవార్త! అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో రూ.1.47 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిత్తల్ ఉక్కు పరిశ్రమ రానుంది. వచ్చే నెలలోనే శంకుస్థాపన జరగనుంది. ప్రధాని మోదీ కూడా పాల్గొనే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుతో వేలాది మందికి ఉద్యోగాలు, రాష్ట్రంలో కొత్త జోష్ రావడం ఖాయం. అదే ప్రాంతంలో మరో బొమ్మల తయారీ పరిశ్రమ కూడా వస్తుండటం విశేషం. ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పరిశ్రమ వచ్చింది.. ఏకంగా రూ1.47 లక్షల కోట్లతో స్టీల్ ఫ్యాక్టరీ ఫిక్స్ అయ్యింది. ఈ మేరకు అనకాపల్లి జిల్లా నక్కపల్లి దగ్గర ఆర్సెలార్ మిత్తల్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ముహూర్తం సమీపిస్తోంది. వచ్చే నెలలోనే ఈ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. కేంద్రం సహకారంతో, సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఫోన్ పెట్టడంతో ఈ పరిశ్రమ ఏర్పాటుకు అడుగులు పడ్డాయి. నక్కపల్లి మండలంలో 2020 ఎకరాల భూమిని కేటాయించి, మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు. రోడ్లతో పాటుగా కాలువల నిర్మాణం దాదాపు పూర్తయ్యింది. పైపులైను పనులు కూడా జరుగుతున్నాయి. నెల రోజుల క్రితం మిత్తల్ పరిశ్రమ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది.. అయితే ఈ ఫ్యాక్టరీకి అన్ని వర్గాల నుంచి పూర్తి మద్దతు లభించింది. నవంబరులో జరగనున్న ఈ భారీ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొననున్నారని తెలుస్తోంది. అయితే ప్రధాని వర్చువల్‌గా పాల్గొంటారా లేక నేరుగా హాజరవుతారా అనేది క్లారిటీ లేదు. మిత్తల్ సంస్థ దాదాపు రూ.1.47 లక్షల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తోంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 70 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు.ఈ భారీ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో రాష్ట్రంలో కొత్త జోష్ మొదలైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే ఈ ఆర్సెలార్ మిత్తల్ ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇచ్చారు. డీఎల్‌పురం, వేంపాడు, చందనాడ వంటి ప్రాంతాల్లో పరిశ్రమ కోసం భూములను సేకరించారు. ఈ ప్రాజెక్టు కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు వేగంగా జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం తోడ్పాటుతో భారీ పరిశ్రమలు వస్తున్నాయి.. ఇదే ప్రాంతంలో బొమ్మల తయారీ పరిశ్రమ ఏర్పాటు దిశగా అడుగులుపడుతున్నాయి. ఇదీ వస్తే మహిళలకే 25 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ కొత్త పరిశ్రమల ఏర్పాటుతో పాయకరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని భావిస్తున్నారు. ముఖ్యంగా, మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని భావిస్తున్నారు. మిత్తల్ ఉక్కు పరిశ్రమతో పాటు, బొమ్మల తయారీ పరిశ్రమ కూడా రానుండటం ఈ ప్రాంతానికి ఒక శుభపరిణామం అని చెప్పాలి. ఈ రెండు పరిశ్రమలు కలిసి వేలాది మందికి ఉపాధి కల్పించనున్నాయి.ఆర్సెలార్ మిత్తల్ సంస్థ,




రెండు దశల్లో భారీ ఉక్కు కర్మాగారాన్ని 2,200 ఎకరాల భూమిలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. మొదటి దశలో 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ దశ 2029 నాటికి పూర్తవుతుందని అంచనా. దీని ద్వారా దాదాపు 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. రెండో దశలో, ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచుతూ 10.5 మిలియన్ టన్నులకు చేర్చాలని యోచిస్తున్నారు. ఈ విస్తరణ పనులు 2033 నాటికి పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించారు. ఈ రెండో దశ పూర్తయితే, మరో 35 వేల మందికి ఉపాధి దొరుకుతుంది.

# ఆర్డరిస్తే ఇంటికే కూరలు తెచ్చిస్తారు.. ఇంట్లోనే తయారీ, కర్రీస్ క్యారియర్స్ గురించి తెలుసా

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం గుంటూరులో కొత్తగా ఇంటి భోజనం డబ్బా సేవలు మొదలయ్యాయి. ఉద్యోగులకు, బ్యాచిలర్లకు నాణ్యమైన, రుచికరమైన ఇంటి వంటకాలను నేరుగా ఇంటికే అందిస్తున్నారు. హెూటళ్లపై నమ్మకం లేనివారికి, సమయం లేనివారికి ఇది మంచి ఆప్షన్. మెనూలో రకరకాల కూరలు, పచ్చళ్లు అందుబాటులో ఉన్నాయి. పండగలకు స్పెషల్ ఐటమ్స్ కూడా ఇస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ కర్రీస్ క్యారియర్స్‌కు డిమాండ్ పెరిగింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో డబ్బావాలాలు గురించి తెలిసిందే. డబ్బావాలాలు ఉద్యోగుల ఇళ్లకు వెళ్లి డబ్బాలు తీసుకుని వారికి అందజేస్తారు. కానీ ఏపీలో సరికొత్త ఆలోచనతో డబ్బావాలాలను తీసుకొచ్చారు. గుంటూరులో ఇంటి భోజనాన్ని వండి, డబ్బాల్లో నింపి నేరుగా ఉద్యోగులు, కావాల్సిన వారి ఇళ్లకు అందిస్తున్నారు. చాలామందికి భోజనం సమస్యగా మారడంతో.. హెూం మేడ్ కర్రీస్ క్యారియర్స్ ద్వారా ఇంటి భోజనాన్ని తెప్పించుకోవచ్చు. హెూటళ్లు, కర్రీ పాయింట్ల నుంచి తెచ్చుకుంటే నాణ్యత ఎలా ఉంటుందో అనే అనుమానాలు ఉన్నాయి. అందుకే 'హెూం మేడ్ కర్రీస్ క్యారియర్స్', 'కర్రీస్ క్యారియర్స్' నిర్వాహకులు ప్రతి రోజూ




ఆఫీసుకు వెళ్లే సమయానికి ఇంటి భోజనం వచ్చేలా ప్లాన్ చఏశారు. ఉద్యోగులకు ఇంటి భోజనం రుచిని, నాణ్యతను అందిస్తున్నారు.రాజధాని ప్రాంతమైన గుంటూరులో అనేక కుటుంబాలు వినియోగదారుల అభిరుచులకు తగ్గట్టుగా, నాణ్యమైన ఇంటి వంటకాలను తయారు చేసి అందిస్తున్నారు. వారు కోరుకున్న వంటకాలను, కోరుకున్న సమయానికి ఇంటికే డెలివరీ చేస్తారు. కొవిడ్‌కు ముందు ఇలాంటి సేవలు అందించే సంస్థలు పది మాత్రమే ఉండగా.. ప్రస్తుతం 70కి పైగా సంస్థలు అందుబాటులోకి వచ్చాయి. ఒక్కో సంస్థ పరిధిలో వంద నుంచి రెండు వందల మంది వినియోగదారులు ఉన్నారు. ఈ క్యాటరర్స్ ఇళ్లల్లోనే వంటలు చేస్తారు.. వినియోగదారులు తమకు నచ్చిన కూరగాయలు, వంటకాలను ఆర్డర్ చేయవచ్చు. నిర్దిష్ట సమయానికి, నాణ్యతతో కూడిన వంటకాలు వారి ఇంటికే అందిస్తారు. వీధి వ్యాపారులతో దీపావళి.. సామాన్యుడిలా ప్రజలతో మాట్లాడిన సీఎం చంద్రబాబు మెనూలో చాలా వంటకాలే ఉన్నాయి.. పచ్చడి, తాలింపు, పప్పు, సాంబారు రసం, పెరుగుపచ్చడి వంటివి ఉన్నాయి. ఫుడ్ మెనూలో ఐటెమక్స్ ఎంతమందికి కావాలన్న దానిని బట్టి ధరలు ఉంటాయి. ఉదాహరణకు నాలుగు రకాల కూరలు కావాలంటే రూ.70 ఫిక్స్ చేశారు. అలాగే రూ.140, రూ.210, రూ.280 ప్యాకేజీలు ఉన్నాయి. ఇక పండగల సమయంలో బూరెలు, బూందీ వంటివి కూడా ఉచితంగా ఇస్తారు. ఈ కర్రీస్ క్యారియర్స్ తయారీ, తరలింపు బాధ్యత నిర్వాహకులదే.. ఇటీవల కాలంలో ఆర్డర్లు పెరుగుతున్నాయని చెబుతున్నారు. ప్రధానంగా బ్యాచలర్స్, ఉద్యోగులకు ఈ క్యారియర్స్ చాలా ఉపయోగంగా ఉన్నాయి.

# ఆన్‌లైన్‌లోనే భూములకు అనుమతులు, కీలక నిర్ణయం




అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో భూ వినియోగ మార్పిడి ఇక ఆన్‌లైన్‌లోనే! డీపీఎంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే చాలు. ఎకరాకు 1% రుసుముతో 45 రోజుల్లో అనుమతులు. వ్యాపార సులభతరం లక్ష్యంగా ఈ కొత్త విధానం. పారదర్శకంగా, వేగంగా పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇకపై భూముల మార్పులకు ఆలస్యం కూడా ఉండదు అంటున్నారు. ఈ మేరకు మార్గదర్శకాలను కూడా విడుదల చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై భూవినియోగ మార్పిడికి సంబంధించిన అనుమతులు ఆన్‌లైన్‌లోనే ఇస్తారు. దీని కోసం డెవలప్‌మెంట్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టం (డీపీఎంఎస్) అనే ఆన్‌లైన్ పోర్టల్‌ను ఏర్పాటు చేశారు. ఈ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది. ఈ అనుమతులు పొందడానికి కొంత రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఈ రుసుము స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో చెల్లించాలి. ఎకరా భూమికి 1% చొప్పున ఈ ఫీజు ఉంటుంది. ఈ అనుమతుల ప్రక్రియను అధికారులు 45 రోజుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్‌కుమార్ ఎస్‌వోపీపై మార్గదర్శకాలను జారీ చేశారు. అధికారులు ఈ అనుమతుల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి. ఈ మార్పుల వల్ల భూ వినియోగ మార్పిడి ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా జరుగుతుందని భావిస్తున్నారు. ఈ కొత్త విధానం ద్వారా భూమిని ఒక అవసరం నుంచి మరో అవసరానికి మార్చుకోవడానికి అనుమతులు సులభంగా పొందవచ్చు.భూ వినియోగ మార్పిడి అనుమతులు ఇకపై ఆన్‌లైన్‌లోనే లభిస్తాయి. వ్యాపార సులభతరం (%ాజూవవస శీట ఐశీఱఅస్త్ర దీబంఱఅవం%) లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇంతకుముందు భూ వినియోగ మార్పిడి అనుమతులు ఆఫ్‌లైన్‌లోనే ఇచ్చేవారు. అయితే, వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ప్రక్రియను ఆన్‌లైన్‌లోకి మార్చారు. దీనికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసి, ఆమోదం పొందిన తర్వాతే ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తున్నారు. కొత్త విధానంలో, దరఖాస్తుదారులు డీపీఎంఎస్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వం నిర్ణయించిన రుసుమును కూడా ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి. దరఖాస్తుతో పాటు, యాజమాన్య హక్కు పత్రాలు, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఆ స్థలంపై ఎలాంటి అప్పులు లేవని తెలిపే పత్రం), బాహ్య అభివృద్ధి ఛార్జీల చెల్లింపు రసీదు, టౌన్ సర్వేయర్ ధ్రువీకరణతో కూడిన కంబైన్డ్ ఫీల్డ్ మెజర్మెంట్ బుక్ (ఎఫ్‌ఎంబీ)లో చేర్చిన పత్రం, సైట్ మ్యాప్ వంటి అవసరమైన అన్ని పత్రాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. గ్రామ పంచాయతీ పరిధిలోని భూములకు సంబంధించిన దరఖాస్తులను ముందుగా పట్టణాభివృద్ధి సంస్థలు పరిశీలిస్తాయి. ఆ తర్వాత, వాటిని రాష్ట్ర పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ కార్యాలయానికి పంపిస్తారు. ఈ ప్రక్రియలన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతాయి.ఈ కొత్త విధానంలో భూముల దరఖాస్తులు త్వరగా పరిష్కారం అవుతాయి. మున్సిపల్ లేదా కార్పొరేషన్ పరిధిలో ఉన్న భూములకు సంబంధించిన దరఖాస్తులను ముందుగా ఆయా స్థానిక సంస్థలు పరిశీలిస్తాయి. ఆ తర్వాత వాటిని పట్టణాభివృద్ధి సంస్థలకు పంపుతాయి. అక్కడి నుంచి డైరెక్టర్ కార్యాలయానికి పంపేలా ఈ ప్రక్రియ ఉంటుంది. ఒకవేళ భూములు పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో ఉంటే, వాటి దరఖాస్తులు నేరుగా డైరెక్టర్ కార్యాలయానికి వెళ్తాయి. డైరెక్టర్ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. వారి పరిశీలన పూర్తయ్యాక, ఆ ప్రతిపాదనలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కమిటీకి పంపుతారు. ఈ కమిటీలో కీలకమైన వ్యక్తులు సభ్యులుగా ఉంటారు.పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు. వీరితో పాటు, పట్టణ ప్రణాళిక సంచాలకులు, పురపాలక శాఖ ఓఎస్‌డీ, దరఖాస్తుకు సంబంధించిన మున్సిపల్ కమిషనర్, పట్టణాభివృద్ధి సంస్థ వైస్ ఛైర్మన్ కూడా సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ దరఖాస్తులను పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటుంది. ఈ మొత్తం ప్రక్రియను ప్రభుత్వం చాలా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించింది. క్షేత్రస్థాయిలో దరఖాస్తు స్వీకరించినప్పటి నుంచి రాష్ట్ర స్థాయి కమిటీ ఆమోదం తెలిపే వరకు, మొత్తం 45 రోజుల్లోనే ఈ పని పూర్తి కావాలని ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది. దీనివల్ల ప్రజలకు భూముల విషయంలో ఆలస్యం లేకుండా పనులు జరుగుతాయి.

# పవన్ కళ్యాణ్‌ను కలవాలనుంది.. అపాయింట్‌మెంట్ ఇస్తారా.. వైసీపీ మాజీ ఎమ్మెల్యే రిక్వెస్ట్

అమరావతి :భీమవరంలో పేకాట వ్యవహారంపై వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే గ్రంథి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలవాలనుకుంటున్నానని, అపాయింట్‌మెంట్ ఇస్తే అక్రమాలన్నీ చెబుతానని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో కొందరు ప్రజాప్రతినిధులు క్లబ్‌లు, మద్యం షాపుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అసలు దొంగలెవరో పవన్ కళ్యాణ్‌కు తెలుసు అన్నారు గ్రంథి శ్రీనివాస్. ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలవాలనుంది.. అపాయింట్‌మెంట్ ఇస్తారా అంటూ భీమవరం వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే గ్రంథి శ్రీనివాస్ రిక్వెస్ట్ చేశారు. భీమవరంలో జరుగుతున్న పేకాట వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేవారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేకాట వ్యవహారంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ విషయంపై స్పందించాలన్నారు. పవన్ కల్యాణ్ అవకాశం ఇస్తే, భీమవరంలో జరుగుతున్న అక్రమాలన్నీ చెబుతానన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినా, గత 14 నెలలుగా క్లబ్‌ల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అయితే రెండు నెలలుగా ఆ డబ్బులు రావడం ఆగిపోవడంతోనే డీఎస్పీపై ఫిర్యాదు చేశారని ఆరోపించారు.డీఎస్పీ వ్యవహారంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు చెప్పిన విషయాల్లో చాలా నిజాలు ఉన్నాయన్నారు. గ్రంథి అధికార కూటమి నాయకులపై తీవ్ర ఆరోపణలు చేశారు. అసలు దొంగలెవరో తెలుసుకోవడానికి పోలీసు విచారణ అవసరం లేదని.. కూటమి నాయకులను అడిగితే చాలన్నారు. ఒక ప్రజాప్రతినిధి క్లబ్‌లు, మద్యం షాపుల నుంచి నెల మామూళ్లు వసూలు చేస్తున్నారని, అలాగే మంచినీటి పథకం పేరుతో 50 ఎకరాలు తన పేరు మీద రాసుకున్నారని ఆరోపించారు. మితభాషిగా, సౌమ్యంగా ఉండి రాముడి పేరు పెట్టుకున్నంత మాత్రాన ఎవరూ రాముడు అయిపోరని ఆయన వ్యాఖ్యానించారు. భీమవరం నుంచి కలెక్టరేటు తరలింపునకు తానువ్యతిరేకమని.. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తానన్నారు.పేకాట వ్యవహారంపై పవన్ కళ్యాణ్ స్పందించడాన్ని స్వాగతిస్తున్నాను అన్నారు. పవన్ కళ్యాణ్‌ను కలిసి అన్నీ చెప్పాలని ఉందన్నారు.. కానీ తనకుఅపాయింట్మెంట్ ఇస్తారో లేదో తెలియదు అన్నారు. డీఎస్పీ పేకాట ఎప్పుడు ఆపాడో.. అప్పుడు వాళ్లకు వ్యతిరేకం అయ్యాడని వ్యాఖ్యానించారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు డీఎస్పీ జయసూర్య విషయంలో చెప్పింది నిజమే అన్నారు. అసలు దొంగ ఎవరనేది తెలుసుకోవడానికి పవన్ కళ్యాణ్‌కు ఒక్క నిమిషం కూడా పట్టదు అన్నారు. గ్రంథి శ్రీనివాస్ 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి జనసేనాని పవన్ కళ్యాణ్ పై విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే గ్రంథి వైఎస్సార్‌సీపీకి దూరమయ్యారు.. జనసేన పార్టీలో చేరతారనే ప్రచారం ఉంది. ఈ క్రమంలో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

# వేల మంది ప్రాణాలు కాపాడిన యువకుడు..

## తన పరిస్థితి ఎవ్వరికీ రాకూడదని.. నువ్వు గ్రేట్ బాస్..



అమరావతి :తండ్రి అనారోగ్యంతో ఉన్నప్పుడు రక్తం దొరక్క వినోద్ బాలు అనే యువకుడు చాలా ఇబ్బందులు పడ్డాడు. ఏం చేయాలో తెలియలేదు. ఎవ్వరిని బతిమిలాడినా ప్రయోజనం లేకుండా పోయింది. అప్పుడతడు అనుభవించిన మనోవేధన అంతా ఇంతా కాదు. చివరి క్షణంలో రక్తం దొరకడం వల్ల తన తండ్రి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడు. అప్పుడు రక్తదానం ప్రాముఖ్యతను గుర్తించిన వినోద్ బాలు.. రక్తదాన ప్రచారాన్ని ఒక ఉద్యమంగా చేపట్టాడు. 2014లో 'ఫ్రెండ్స్ బ్లడ్ డోనార్స్ అసోసియేషన్' స్థాపించి, 1100 రక్తదాన శిబిరాలు నిర్వహించి 64వేల యూనిట్ల రక్తం సేకరించాడు. వేల మంది ప్రాణాలు కాపాడాడు. రక్తం మన శరీరంలో జీవధారగా ప్రవహిస్తుంది. ఎవరైనా అత్యవసర పరిస్థితిలో ఉన్నప్పుడు వారిని ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడుతుంది. అందుకే రక్తం ఇచ్చేవారిని.. ప్రాణాలు కాపాడే దేవుళ్లతో సమానంగా పరిగణిస్తారు. ఎందుకంటే మనం కృత్రిమంగా రక్తాన్ని ఇప్పటివరకు తయారు చేయలేదు. ప్రాణం విలువ తెలిసినప్పుడు రక్తదానం ప్రాముఖ్యత అవగతమవుతుంది. అలాంటి పరిస్థితే ఓ యువకుడికి వచ్చింది. అప్పుడు రక్తదానం ఎంత గొప్పదో అర్థం చేసుకుని.. రక్తదాన ప్రచారాన్ని ఓ ఉద్యమంగా చేపట్టాడు. వేల యూనిట్ల బ్లడ్ సేకరించాడు. బ్లడ్ బ్యాంకు స్థాపించి అందరికీ ఆదర్శనంగా నిలుస్తున్నాడు. గాజువాకకు చెందిన వినోద్ బాలు.. తండ్రి అనారోగ్యంతో మంచం పట్టాడు. అప్పుడు వినోద్‌కు 16 ఏళ్లు. అయితే తన తండ్రికి రక్తం ఎక్కించాలని వైద్యులు సూచించారు. ఎంతమందిని కాళ్లవేళ్లా బతిమిలాడినా ఒక్క చుక్క కూడా రక్తం దొరకడం కష్టమైంది. చివరి క్షణంలో రక్తం దొరకింది. వినోద్ బాలు తండ్రి ప్రాణాపాయం నుంచి బయటపడి కోలుకున్నాడు. ఈ సంఘటన వినోద్ బాలు మనసులో పాతుకుపోయింది. దీంతో తనలో తానే తీవ్రంగా ఆలోచించేవాడు. బ్లడ్ దొరకక పోతే తన తండ్రి పరిస్థితి ఏంటో అని ఆలోచించే వాడు. అయితే అలాంటి పరిస్థితి ఎవరికీ రాకూడదని అనుకున్నాడు.తన లాగా రక్తం కోసం ఎవరూ బాధ పడకూడదన్న పట్టుదలతో.. డిగ్రీ పూర్తైన తర్వాత.. ఓ ప్రైవేటు బ్లడ్‌బ్యాంకులో పనిలో చేరాడు. అక్కడ రక్తం ఎలా సేకరించాలి, ఎలా నిల్వ చేయాలి.. అనే వాటిపై క్షుణ్ణంగా అధ్యయనం చేశాడు. ఈ క్రమంలో వినోద్‌బాలు 2014లో మొదటి సారిగా 60 మంది స్నేహితులతో.. 'ఫ్రెండ్స్ బ్లడ్ డోనార్స్ అసోసియేషన్' ఏర్పాటు చేశాడు. ఆ తర్వాత 'గివ్ బ్లడ్.. సేవ్ లైఫ్' నినాదంతో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో రక్తదాన ప్రచారాన్ని ఒక ఉద్యమంగా చేపట్టాడు. అలా ఇప్పటివరకు 1100 రక్తదాన శిబిరాలు నిర్వహించాడు. మొత్తంగా 64వేల యూనిట్ల రక్తం సేకరించి వేల మంది ప్రాణాలు కాపాడాడు వినోద్ బాలు. అయితే రక్తం ఇచ్చే ముందు ఇలా తప్పకుండా చేయాలి.రక్తదాన శిభరాల ద్వారా సేకరించిందిన రక్తాన్ని భద్రపర్చేందుకు వీలుగా 'వందేభారత్ బ్లడ్ బ్యాంకు'ను స్థాపించాడు వినోద్ బాలు. ఆపదలో ఉన్న వ్యక్తి పునర్జన్మ ఎత్తడానికి ఒక్క యూనిట్ రక్తం చాలు అంటాడు బాలు. అత్యవసర పరిస్థితుల్లో తన తండ్రికి తగిన బ్లడ్ గ్రూప్ రక్తం దొరక్క చాలా ఇబ్బంది పడ్డట్లు తెలిపాడు. ఆ కష్టాల్లోంచి పుట్టిందే ఈ రక్తదాన శిబిరాల నిర్వహణ బాధ్యత అని వినోద్‌బాలు చెప్పాడు. కాగా 18-65 ఏళ్ల వయసువారు ఎవరైనా, ఎప్పుడైనా రక్తం ఇవ్వొచ్చు. ఒక వ్యక్తి తన జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయ్యొచ్చనే అంచనా ఉంది.

# రైతులకు అలర్ట్.. పత్తి అమ్మాలంటే ఈ యాప్ వాడాల్సిందే..



అమరావతి :భారత పత్తి సంస్థ (సీసీఐ) పత్తి కొనుగోళ్లకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 29 మార్కెట్ యార్డుల్లో పత్తి కొనుగోళ్లకు సన్నాహాలు చేస్తోంది. అయితే సీసీఐకి పత్తి అమ్మాలనుకునే రైతులు 'కపాస్ కిసాన్' యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని మెలిక పెట్టింది. అందులో నిర్దేశించిన తేదీన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపింది. ఈ స్లాట్ బుకింగ్ విధానంపై చాలా మంది రైతులకు అవగాహన లేకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.పత్తి కొనుగోళ్లకు భారత పత్తి సంస్థ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సిద్ధమవుతోంది. ఈసారి రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాల్లోని 29 మార్కెట్ యార్డుల పరిధిలో కొనుగోలు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అందుకోసం 30 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీసీఐ నిర్ణయించింది. అత్యధికంగా పల్నాడు జిల్లాలో 7, ఎన్టీఆర్ జిల్లాలో 6 చొప్పున కొనుగోలు కేంద్రాలు తెరుస్తోంది సీసీఐ. ఇప్పుడు రైతులు పత్తిని సీసీఐకి అమ్ముకోవాలంటే.. ముందుగా టైం స్లాట్ నమోదు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోలాగే ఈ విధానం ఉంటుంది. అయితే ఈ విధానం వల్ల రైతులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.పత్తి రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఎక్కువ సమయం వేచి చూడకుండా.. వెంటనే అమ్ముకొని తిరిగి వెళ్లేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. పత్తి రైతులు స్లాట్ బుక్ చేసుకునేందుకు.. 'కపాస్ కిసాన్' అనే యాప్‌ను ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. పంట తమ చేతికి వచ్చిన తర్వాత.. అమ్మకానికి సిద్ధమైన సమయంలో.. ఈ యాప్ ద్వారా టైం స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. మీ మొబైల్ నంబర్‌కు ఒక ఓటీపీ వస్తుంది. అనంతరం దాన్ని ఎంటర్ చేస్తే.. స్లాట్ బుక్ అవుతుంది. ఆ స్లాట్‌లో నిర్దేశించిన తేదీన పత్తిని.. సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్తే సరిపోతుంది.స్లాట్ బుకింగ్‌పై చాలా మంది రైతులకు సరైన అవగాహన లేకపోవడం వల్ల అయోమయానికి గురవుతున్నారు. దీనిపై అధికారులు రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. కపాస్ కిసాన్ యాప్‌లో వివరాలు నమోదు చేయాలంటే సెల్‌ఫోన్ కచ్చితంగా ఉండాలి. అయితే చదువు లేని వృద్ధ రైతులు ఈ యాప్‌ను ఆపరేట్ చేయడం, వివరాలు నమోదు చేయడం మరింత కష్టమవుతుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. యాప్ ద్వారా అన్ని వివరాలు నమోదు చేసి, స్లాట్ బుక్ చేసుకోవడానికి చాలా మంది రైతులు ఇతరులపై ఆధారపడక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది.మరోవైపు, కేంద్రం ఈ ఏడాది పత్తికి మద్దతు ధర.. క్వింటాలుకు రూ. 8,110 గా ప్రకటించింది. సీసీఐ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పత్తిలో తేమ శాతం, నాణ్యత ఉంటేనే గరిష్ఠ ధర వచ్చే అవకాశం ఉంది. కాగా, కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర.. గిట్టుబాటు ధరగానే రైతులు భావిస్తున్నారని తెలుస్తోంది. అందుకే ఈసారి సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తి పోటెత్తవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఏపీలో ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్ పిల్లలకు పూర్తిగా ఉచితం.. మరో 4 రోజులే ఛాన్స్, త్వరపడండి

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులకు ముఖ్య గమనిక. స్కాలర్‌షిప్‌లు, ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఆధార్ తప్పనిసరి. చాలామంది ఆధార్‌లలో తప్పులున్నాయని, పదో తరగతి నామినల్ రోల్స్‌లో ఇబ్బందులు వస్తున్నాయని ప్రభుత్వం గుర్తించింది. అందుకే, ఈ నెల 30 వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేసింది. 5 నుంచి 15 ఏళ్ల లోపు పిల్లల ఆధార్ వివరాలు సరిచేయించుకోవడానికి ఇది మంచి అవకాశం.ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులకు ముఖ్యగమనిక. విద్యార్థులకు ప్రభుత్వ పథకాలు, స్కాలర్‌షిప్‌లు, విద్యాకానుక కిట్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటివి పొందాలన్నా ఆధార్ కార్డు తప్పనిసరి. అయితే చాలామంది విద్యార్థుల ఆధార్ కార్డుల్లో వివరాలు సరిగ్గా ఉండటం లేదు. చిన్న వయసులోనే ఆధార్ కార్డు తీసుకున్నా, ప్రతి ఐదేళ్లకు ఒకసారి అందులోని వివరాలను అప్డేట్ చేసుకోవాల్సిందే. అయితే ఐదేళ్లకు ఒకసారి అప్‌డేట్ చేయించుకోవాల్సి ఉన్నా పట్టించుకోడం లేదు.






కొందరి ఆధార్ కార్డుల్లో విద్యార్థుల వివరాల్లో తప్పులు కూడా ఉన్నాయి. పదో తరగతి నామినల్ రోల్స్ జారీలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. విద్యార్థుల గుర్తింపు సంఖ్య (అపార్) నమోదులో సమస్యలు వస్తున్నాయి. ఈ మేరకు ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి, ఆధార్‌లోని తప్పులను సరిదిద్దే అవకాశాన్ని కల్పించింది. ఈ నెల 23 నుంచి ఆధార్ ప్రత్యేక శిబిరాలు ప్రారంభం అయ్యాయి.ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 30వ తేదీ వరకు ఆధార్ నమోదు కేంద్రాలు పనిచేస్తాయి. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని 5 ఏళ్ల నుంచి 15 ఏళ్ల లోపు వయసున్న విద్యార్థులు తమ ఆధార్‌లోని వివరాలను అప్‌డేట్ చేసుకోవచ్చు. ముఖ్యంగా, కాకినాడ నగరంలోనే 29 ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా కూడా ఈ సేవలు ఉచితంగా అందిస్తున్నారు. బాల ఆధార్ (పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆధార్) తీసుకున్నవారు, ఇంకా తమ వేలిముద్రలు, ఐరిస్ (కంటిపాప) వివరాలను నమోదు చేసుకోనివారు తప్పనిసరిగా ఈ కేంద్రాలకు వెళ్లి నమోదు చేసుకోవాలి. విద్యార్థుల ఆధార్ కార్డుల్లో పేరు, పుట్టిన తేదీ, తల్లిదండ్రుల పేర్లు, చిరునామా వంటి వివరాలలో ఏవైనా తప్పులు ఉంటే, వాటిని ఈ కేంద్రాల ద్వారా సరిచేయించుకోవచ్చు అని తెలిపారు. ఈ సేవలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. స్కూల్స్‌లో ఆధార్ అప్డేట్ కోసం ఏర్పాటు చేసిన ఆధార్ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి పిల్లలకు అవగాహన కల్పించాలని సూచిస్తున్నారు. అయితే ఈ నెల 30 వరకే ఆధార్ అప్డేట్ చేసుకోవడానికి అవకాశం ఉంది. అయితే ఏపీపై తుఫాన్ ప్రభావంతో స్కూల్స్‌కు మూడు రోజుల పాటూ సెలవులు ప్రకటించారు. ఈ క్రమంలో గడువు మరోసారి పొడిగిస్తారా అనే చర్చ జరుగుతోంది. మూడు రోజుల పాటూ స్కూల్స్‌కు సెలవులు కాబట్టి మరో ఒకటి, రెండు రోజులు గడువు పెంచితే బావుంటుంది అంటున్నారు. ఆధార్ శిబిరాల గడువు పెంపుపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# జూబ్లీహిల్స్ లో టెన్షన్ పెంచుతున్న సర్వేలు - రేవంత్ అనూహ్య నిర్ణయం..!



హైదరాబాద్: జూబ్లీహిల్స్ లో లెక్కలు మారుతున్నాయి. కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. సీఎం రేవంత్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ పార్టీ హైకమాండ్ తో చర్చలు చేసారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. సర్వే నివేదికల ఆధారంగా వ్యూహాలను మార్పు చేస్తున్నారు. దీంతో, ఇప్పుడు జూబ్లీహిల్స్ లో రేవంత్ అమలు చేస్తున్న కొత్త వ్యూహం ఎలాంటి ఫలితం ఇస్తుందనేది ఉత్కంఠగా మారుతోంది.జూబ్లీహిల్స్ లో గెలుపు ముఖ్యమంత్రి రేవంత్ కు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. ఇక్కడ మూడు ప్రధాన పార్టీల మధ్య పోటీ రసవత్తరంగా మారుతోంది. బీఆర్ఎస్ అటు గెలుపు పైన ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటిక సీఎం రేవంత్ జూబ్లీహిల్స్ లో మంత్రులకు డివిజన్ల వారీగా బాధ్యతలను అప్ప గించారు. ప్రతీ రోజు ప్రచారం... మారుతున్న సమీకరణాల పైన ఆరా తీస్తున్నారు. పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఢిల్లీకి వెళ్లిన సమయంలోనూ జూబ్లీహిల్స్ లో గెలుపు పైన చర్చ జరిగి నట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఫలితం రానున్న గ్రేటర్ ఎన్నికల పైన ప్రభావం చూపుతుందనే అభిప్రాయం వ్యక్తం అయింది. ఇక్కడ గెలుపు కోసం తాను ప్రచార బరిలోకి దిగాలని సీఎం రేవంత్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారు అయింది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రచారంలోకి దిగుతున్నారు. ఈ నియోజకవర్గం పరిధిలోని యూసఫగూడ పోలీసగ్రౌండ్స్‌లో ఈ నెల 28న తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్, 24 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి అభినందన సభ జరగనుంది. ఆయనతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావునూ సన్మానించనున్నారు. ఆ సభలో.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నట్లు సమాచారం.అలాగే ఈ నెల 30, 31 తేదీల్లోను మళ్లీ నవంబర్ 4, 5 తేదీల్లోనూ ఆయన రోడ్‌షోలు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. వీటికి మధ్యలో బిహార్ ఎన్నికల ప్రచారానికీ ఆయన వెళ్లనున్నట్లు చెబుతున్నాయి. బీఆర్ఎస్ ప్రచారంలో కాంగ్రెస్ 18 నెలల పాలనను ప్రస్తావిస్తోంది. సామాజిక సమీకరణాలు కీలకంగా మారుతున్నాయి. దీంతో.. రేవంత్ తాను జూబ్లీహిల్స్ బాధ్యతలను తీసుకుంటున్న వేళ.. ఫలితం పైన ఉత్కంఠ పెరుగుతోంది.

# హైదరాబాద్ వాసులకు కేంద్రం శుభవార్త.. తీరనున్న ట్రావెల్ కష్టాలు!




హైదరాబాద్: హైదరాబాద్: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో తెలంగాణ రాష్ట్రంలో బస్సుల రద్దీ పెరిగింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఆర్టీసీ బస్సుల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ నగరంలో ప్రతీరోజూ ఉద్యోగాలకు, చదువులకు వెళ్ళేవాళ్ళు బస్సు రవాణా ద్వారానే దాదాపు ప్రయాణాలు చేస్తూ ఉంటారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో, మహిళ ప్రయాణికుల సంఖ్య పెరగడంతో తీవ్ర రద్దీ నెలకొంది. హైదరాబాద్ నగర ప్రజల అవసరాలకు తగ్గట్టు బస్సులు అందుబాటులో లేవు. దీంతో బస్సుల సంఖ్యను పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. దీనికి కేంద్రం నుండి కూడా సహకారం అందనుంది. దేశంలోనే సుస్థిరమైన, పర్యావరణ హితమైన ప్రజా రవాణా వ్యవస్థను అందించడం దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలను చేపట్టిన విషయం తెలిసిందే.ఈ క్రమంలోనే దేశంలోని మెట్రో నగరాలకు ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించనున్నారు. ప్రభుత్వ రంగ సంస్థ సిఈఎస్ఎల్ దేశంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ బస్సుల సేకరణకు రెడీ అయింది. మొత్తం 10,900 విద్యుత్ బస్సుల కోసం బిడ్ లను ఆహ్వానించింది. ఈ బిడ్ ను నవంబర్ ఆరవ తేదీన తెరవనున్నారు. ఈ విధంగా సేకరించే బస్సులను దేశంలోని ప్రధాన మెట్రో నగరాలకు కేటాయిస్తారు.ఈ క్రమంలోనే హైదరాబాద్ నగరానికి 2 వేల ఎలక్ట్రిక్ బస్సులు రాబోతున్నాయి. హైదరాబాద్ నగరవాసుల అవసరాలను తీర్చడంతో పాటు, నగర కాలుష్యాన్ని తగ్గించడం కోసం ఈ బస్సులు కీలకభూమిక పోషించబోతున్నాయి. నేషనల్ ఎలక్ట్రిక్ బస్సు ప్రోగ్రాం కింద ఈ బస్సులను సేకరిస్తున్నారు. వాయు కాలుష్యాన్ని నివారించడమే ప్రధాన లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో కేంద్రం దాదాపు 50 వేల ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావటం లక్ష్యంగా పెట్టుకుంది.ఇందులో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ నగరానికి కేంద్రం నుండి ప్రస్తుతం సేకరించే 10,900 విద్యుత్ బస్సులలో 2000 విద్యుత్ బస్సులు రానున్నాయి. ఈ బస్సులు ఎంటర్ అయితే హైదరాబాద్ నగరంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుంది. ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సురక్షితమైన ప్రయాణాన్ని అందించడానికి వీలవుతుంది.

# కొత్తగా 4 జిల్లాలు, రెవిన్యూ డివిజన్లు..మండలాలు ఖరారు - నియోజకవర్గాల్లో మార్పులు..!




అమరావతి: ఏపీలో కొత్త జిల్లాలు ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. అదే విధంగా కొత్తగా రెవిన్యూ డివిజన్లు.. మండలాలు ఏర్పాటు కానున్నాయి. నియోజకవర్గాలను పాత జిల్లాల్లోకి మార్పు దిశగా కసరత్తు తుది దశకు చేరింది. జిల్లాల పునర్విభజన ప్రక్రియ కోసం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం కీలక ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ నెల 7న జరిగే కేబినెట్ భేటీలో చర్చించి.. డిసెంబర్ చివరి నాటికి కొత్త జిల్లాల ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి.ఏపీలో కొత్త జిల్లాలు దాదాపు ఖరారయ్యాయి. ప్రస్తుతం ఉన్నవాటిల్లోనూ మార్పులు ఖాయం అయ్యాయి. నాలుగు జిల్లాలు అదనంగా ఏర్పాటు కానున్నాయి. మార్కాపురం, అమరావతి, ఏజెన్సీ సహా మదనపల్లె కొత్త జిల్లాలు కానున్నాయి. 10 కొత్త రెవిన్యూ డివిజన్లు ఏర్పాటు దిశగా కసరత్తు జరుగుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు మండలాలు.. జిల్లాల్లో మార్పులు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. వీటికి తుది రూపు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో జరిగే సమావేశం లో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఆ తరువాత నవంబరు 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది.ఆ తర్వాత ప్రజల నుంచి అభ్యంతరాల స్వీకరిస్తారు. అనంతరం గెజిట్ విడుదల చేస్తారు. జనగణన నేపథ్యంలో డిసెంబరు 31వ తేదీలోగానే మొత్తం ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉంది. మార్కాపురం కేంద్రంగా కనిగిరి, గిద్దలూరు, యర్రగొండపాలెం, దర్శి, మార్కాపురం నియోజకవర్గాలతో జిల్లా ఏర్పాటుకు రంగం సిద్దమైంది. కనిగిరి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం లో చేర్చే అవకాశం కనిపిస్తోంది. రంపచోడవరం, చింతూరు డివిజన్లతో పాటు 4 విలీన మండలాలతో జిల్లా ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు తెలిసింది. అమరావతి కేంద్రంగా పల్నాడు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలోని నియోజకవర్గాలతో కొత్త జిల్లా ఏర్పాటు ప్రతిపాదన ఉంది. మదనపల్లె కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై నివేదికలో వివరించనున్నారు. ఇక.. అద్దంకి, మడకశిర సహా 10 కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేశారు.

# దేశం పరువుపోతోంది..! వీధి కుక్కల విషయంలో రాష్ట్రాలపై సుప్రీం ఫైర్..!

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా చిన్నారుల్ని వీధి కుక్కలు కరుస్తున్న ఘటనలు ఇంకా కొనసాగుతూనే ఉండటం, తాము ఆదేశాలు ఇచ్చినా రాష్ట్రాలు పట్టించుకోకపోవడంపై అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇవాళ తీవ్రంగా మండిపడింది. వీధి కుక్కల్ని పట్టుకుని, వాటికి వ్యాక్సిన్ వేసి, తిరిగి వదిలిపెట్టాలన్న తమ ఆదేశాలపై తమ అభిప్రాయాలు చెప్పాలని ఆగస్టు 22న తాము ఇచ్చిన ఆదేశాలను ఇప్పటికీ మెజార్టీ రాష్ట్రాలు పట్టించుకోకపోవడంపై సుప్రీంకోర్టు మండిపడింది. దేశంలో చిన్నారులకు కుక్కకాటు ఘటనలతో విదేశాల ముందు పరువు పోతోందని, ఆయా దేశాలు మన దేశాన్ని చులకనగా చూస్తున్నాయని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.



తాము ఆగస్టు 22న ఆదేశాలు ఇచ్చినా ఇప్పటికీ వాటికి స్పందించని రాష్ట్రాల సీఎస్ లను వ్యక్తిగతంగా వచ్చే సోమవారం ఉదయం 10.30 గంటలకు తమ ముందు హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.ఇప్పటివరకూ కేవలం తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ కార్పోరేషన్ మాత్రమే సుప్రీంకోర్టుకు అఫిడవిట్లు దాఖలు చేసినట్లు తెలిపింది. ముఖ్యంగా జాతీయ రాజధాని ఢిల్లీ ఎందుకు తమ అఫిడవిట్ దాఖలు చేయలేదని ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం..ప్రధాన కార్యదర్శి వివరణ ఇవ్వాలని, లేకుంటే జరిమానా విధిస్తామని, తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించింది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఇవాళ నోటీసులు పంపుతున్నట్లు తెలిపింది.నవంబర్ 3న అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు హాజరు కావాలని, లేకుంటే తాము ఆడిటోరియంలో కోర్టును నిర్వహిస్తామని హెచ్చరించింది.ఆగస్టు 22న జస్టిస్ విక్రమ్ నాథ్ బెంచ్ ఆగస్టు 11న వీధి కుక్కల్ని పట్టుకుని ఊరి చివర వదిలేయాలంటూ ఇచ్చిన ఉత్తర్వుపై స్టే ఇచ్చింది. చికిత్స పొందిన, టీకాలు వేసిన కుక్కల విడుదలపై నిషేధాన్ని చాలా కఠినమైనదిగా పేర్కొంటూ జంతువుల జనన నియంత్రణ సంస్థ నిబంధనలలోని 11(9) ప్రకారం రేబిస్ సోకినవి, ఇన్ఫెక్షన్ ఉన్నట్లు అనుమానించబడినవి, దూకుడు ప్రవర్తనను ప్రదర్శించేవి తప్ప, స్టెరిలైజేషన్, నులిపురుగుల నిర్మూలన, టీకాలు వేసిన తర్వాత కుక్కలను తిరిగి అదే ప్రాంతంలోకి వదలాలని స్పష్టం చేసింది. అలాగే వీధి కుక్కలకు బహిరంగంగా ఆహారం ఇవ్వడాన్ని కూడా నిషేధించింది. వాటికి ప్రత్యేక ప్రాంతాలు ఉండాలని ఆదేశించింది. కేసు పరిధిని పాన్-ఇండియా స్థాయికి విస్తరించింది.

# తిరుమల పరకామణి కేసులో బిగ్ ట్విస్ట్-హైకోర్టు సంచలన ఆదేశాలు..!

అమరావతి : ఏపీలో తీవ్ర సంచలనం రేపిన తిరుమల పరకామణిలో చోరీ వ్యవహారం ఇవాళ మరో మలుపు తిరిగింది. గతంలో పరకామణిలో జరిగిన చోరీ కేసును సెటిల్ చేసుకున్న వ్యవహారంపై దాఖలైన కేసును విచారిస్తున్న హైకోర్టు ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో నిందితులు టీటీడీతో సంబంధం లేకుండా సెటిల్ చేసుకున్నట్లు తేలడంతో హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు కీలక ఆదేశాలు ఇచ్చింది.తిరుమల పరకామణిలో గతంలో జరిగిన చోరీ వ్యవహారం ఇప్పటికే ఎన్నో మలుపులు తిరిగింది. ఈ చోరీ కేసులో నిందితుడిగా ఉన్న టీటీడీ ఉద్యోగి రవి కుమార్ , ఏవీఎస్వో సతీష్ కుమార్ గతంలో రాజీ చేసుకున్నారు. అయితే ఈ రాజీకి టీటీడీ అనుమతి లేదు. దీన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు.. పరకామణి కేసుపై కీలక వ్యాఖ్యలు చేసింది. పరకామణి కేసులో ఇప్పటికే టిటిడి ఈఓ అనిల్ సింఘాల్ కౌంట్ కూడా దాఖలు చేశారు.టిటిడి అనుమతి లేకుండా పరకామణి చోరీ కేసు రవికుమార్,ఎవీఎస్వో సతీష్ కుమార్ రాజీ చేసుకున్నారని పిటిషన్ లో ఈవో పేర్కొన్నారు. దీంతో పరకామణి కేసు అత్యవసరంగా సీబీసీఐడీతో విచారణ చేపట్టాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. డిసెంబర్ 2 నాటికి కేసు విచారణ పూర్తిచేయాలని హైకోర్టు గడువు కూడా పెట్టింది. అలాగే నిందితుడు రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు చేయాలని ఏసీబీ డీజీకి హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.గతంలో పరకామణి చోరీ కేసులో నిందితుల మధ్య లోక్ అదాలత్ లో కేసు రాజీ చేసిన న్యాయమూర్తిపై కూడా చర్యలు చేపట్టాలని హైకోర్టు సంచలన ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసు తదుపరి విచారణ డిసెంబర్ 2కి వాయిదా వేసింది. దీంతో టీటీడీ పరకామణి చోరీ వ్యవహారంలో దొంగల గుండెల్లో రైళ్లు




పరిగెడుతున్నాయి. ఇప్పుడు టీటీడీ ఇచ్చిన రిపోర్ట్ మేరకు నిందితులు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించినట్లు తేలితే హైకోర్టు మరిన్ని చర్యలు ప్రకటించే అవకాశముంది.

# పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చిన జగన్..!

అమరావతి : బంగాళాఖాతంలో అతి తీవ్ర తుపాన్ మొంథా.. మరింత ఉగ్రరూపాన్ని దాల్చింది. తీరానికి సమీపిస్తోన్న కొద్దీ భీతావహంగా మారుతోంది. ప్రస్తుతం ఆగ్నేయ బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ తుఫాన్.. గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో తీరం వైపు కదులుతోంది. తీరాన్ని దాటుతున్న సమయంలో అంచనాలకు అందని విధంగా బీభత్సాన్ని సృష్టించే అవకాశాలు లేకపోలేదు. పశ్చిమ బెంగాల్ నుంచి తమిళనాడు దక్షిణ ప్రాంతం వరకూ అతి భారీ వర్షాలకు కారణమౌతోంది.ప్రస్తుతం బంగాళాఖాతం నైరుతి, పశ్చిమ-మధ్య ప్రాంతం గుండా తీరం ఏపీ తీరం వైపు దూసుకొస్తోందీ తుఫాన్. చెన్నైకి తూర్పు-ఆగ్నేయ దిశగా 520, విశాఖపట్నానికి దక్షిణ-ఆగ్నేయం దిశలో 640, కాకినాడకు ఆగ్నేయ దిశలో 570 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. క్రమంగా ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది.ఆ సమయంలో తీరం వెంబడి గంటకు 90 నుండి 110 కిలో మీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, దీని తీవ్రత 110 కిలోమీటర్ల వరకు పెరగవచ్చని



వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అలాగే- పశ్చిమ బెంగాల్, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరిల్లో భారీ వర్షపాతం నమోదవుతుందని పేర్కొంది.సన్నద్ధతలో భాగంగా తుఫాన్ ప్రభావిత జిల్లాలకు మొత్తం 19 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణ, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, విజయ నగరం, శ్రీకాకుళం జిల్లాలకు కోటి రూపాయలు చొప్పున, చిత్తూరు, కడప, అన్నమయ్య, అనంతపురం, సత్యసాయి, కర్నూలు, నంద్యాల, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, ఏలూరు, తూర్పు గోదావరి, అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాలకు రూ. 50 లక్షలు చొప్పున నిధులు మంజూరయ్యాయి..ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. మంగళవారం అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహించ తలపెట్టిన నిరసన ప్రదర్శనలు, ర్యాలీలను వాయిదా వేశారు. నవంబర్ 4వ తేదీన ఈ ర్యాలీలను నిర్వహిస్తామని తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా వైఎస్ఆర్సీపీ ఈ ర్యాలీలను చేపట్టాల్సి ఉంది.అదే సమయంలో పార్టీ క్యాడర్ కు కూడా దిశానిర్దేశం చేశారు జగన్. రాష్ట్రానికి మొంథా తుఫాన్ ముప్పు ముంచుకొస్తోందని, దీని ప్రభావంతో జిల్లాలో రానున్న అయిదు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. అవసరమైన సహాయ, పునరావాస చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# Election Commission To Announce Special Intensive Revision Of Voter Rolls Across Ten States




The Election Commission is set to announce the date for the nationwide rollout of the Special Intensive Revision (SIR) of voter rolls. This initiative will initially cover around ten states, including West Bengal and Tamil Nadu, which are gearing up for elections. Other regions like Assam, Kerala, and Puducherry will also be part of this first phase.Recently, a meeting was held in Delhi with Chief Electoral Officers from all states and Union Territories. The focus was on refining the process based on experiences from Bihar. "In Bihar, the SIR process took nearly four months from June 24 to September 30. However, the Commission is now planning to shorten this time frame," an official disclosed anonymously.The decision to implement SIR follows significant backlash from opposition parties regarding its execution in Bihar. Allegations arose that the process targeted disenfranchisement of poor and minority communities who might support opposition parties. The matter escalated to the Supreme Court, which mandated Aadhaar as an acceptable identity document.The Supreme Court overruled concerns about potential forgery by emphasizing "en masse inclusion" rather than exclusion. This directive came after around 66,000 names were removed from Bihar's voter list due to reasons like deaths and duplication. The poll body claimed these actions were necessary for accuracy.Rahul Gandhi of Congress accused the Election Commission of colluding with BJP to secure a large mandate for the ruling party. He presented data suggesting manipulation in several areas. The opposition viewed SIR as a tool for mass disenfranchisement.To expedite verification, states and Union Territories have been instructed to pre-match previous and current electoral rolls. This step aims to reduce delays in voter verification processes. The Commission's efforts are geared towards ensuring a more efficient and transparent revision process across India.The upcoming announcement marks a significant step in addressing criticisms while enhancing electoral transparency. By incorporating feedback and legal directives, the Election Commission aims to improve voter roll accuracy nationwide.

# Cyclone Montha: AP, Odisha Schools Shut As 2 States Brace For Landfall; Beach Activities Suspended



A low-pressure system over the southeast Bay of Bengal has intensified into a well-marked weather disturbance, now on track to develop into Cyclone Montha. Meteorological authorities expect the system to escalate into a severe cyclonic storm, with landfall projected near Kakinada on the Andhra Pradesh coast by the evening of October 28. The impending cyclone has prompted widespread alerts across Odisha and Andhra Pradesh, with forecasts warning of heavy rainfall, strong winds, and potential landslides in several districts. In anticipation of the storm's impact, local administrations have begun evacuating vulnerable communities, including residents of Hope Island in Kakinada, to safer locations.To ensure public safety, especially that of schoolchildren, authorities in both states have ordered the closure of educational institutions across multiple districts.In Andhra Pradesh, schools in Kakinada will remain shut from October 27 to 31, while West Godavari, Eluru, East Godavari, Annamayya, Kadapa, NTR, Bapatla, Krishna, and Guntur districts have announced closures ranging from October 27 to 29. Konaseema district will determine closures based on rainfall intensity. In Odisha, Gajapati district has suspended all school, college, and anganwadi operations until October 30.Tamil Nadu Weather: Cyclone Montha To Bring Heavy Rains to Chennai, Orange Alert Issued For 4 DistsOdisha's Revenue and Disaster Management Minister Suresh Pujari held a high-level review meeting on Sunday to assess the state's preparedness. Eight southern districts-Malkangiri, Koraput, Rayagada, Ganjam, Gajapati, Kandhamal, Kalahandi, and Nabarangpur-have been designated as Red Zones due to their vulnerability. However, all 30 districts have been instructed to remain on alert in case the cyclone shifts course.Meanwhile, the Andhra Pradesh government has activated its pre-cyclone relief roadmap, ensuring essential supplies and emergency services are in place. As the deep depression continues to strengthen, authorities are urging residents to follow official advisories and take necessary precautions.

# "India Portrayed in Bad Light": SC Pulls Up States for Ignoring Stray Dog Order



The Supreme Court on Monday expressed strong displeasure at several state governments for failing to submit affidavits confirming compliance with its August directive to capture, sterilise, and release stray dogs nationwide. The bench noted that despite ample time being granted, no satisfactory response had been received. An irked bench observed that numerous incidents of stray dog attacks had been reported since the August order. Recent cases include a child being mauled in Pune, Maharashtra, and another girl attacked by a pack of nearly 20 dogs in the state's Bhandara district.In Kerala, a man performing a street play on stray dog awareness in Kannur district was bitten, while similar attacks were recorded in Lucknow, Uttar Pradesh, and Warangal, Telangana, within the past two days."Yet no reply (has come) from state governments. Your country is being portrayed in a bad light internationally!" the court said sharply. "Two months granted... yet no response!" the bench remarked, demanding immediate explanations from all states and union territories.The bench, led by Justices Vikram Nath, Sandeep Mehta, and NV Anjaria, instructed all chief secretaries to appear personally before the court. "Don't you read newspapers? The order passed on August 22 was widely reported... all chief secretaries from all states to remain personally present in court and explain delay," the judges directed.The court noted that only West Bengal, Telangana, and the Municipal Corporation of Delhi (MCD) had submitted replies. However, these were not yet on record as they were filed during the Diwali holidays. Taking note of this, the bench further questioned why the Delhi government had not filed an affidavit. "MCD has filed a reply, but the Delhi government has not?" the court observed, expressing disappointment.Among the states, Rajasthan has begun implementing the court's directives. The Department of Autonomous Governance has ordered all municipal bodies, councils, and local authorities to comply strictly. Feeding points are being identified in each ward, and urban bodies are coordinating with resident and animal welfare associations. Stray dogs are to be treated, sterilised, tagged, and released in the same localities.In Noida, officials have initiated a comprehensive survey to map and monitor the stray dog population. The drive aims to enhance sterilisation, vaccination, and management efforts. Resident welfare associations, apartment groups, and NGOs have been asked to submit detailed reports with photographs of sterilised, unsterilised, aggressive, and rabies-suspect dogs.Similarly, the Greater Chennai Corporation (GCC) intensified its efforts in September, vaccinating over 46,000 dogs against rabies by mid-month. The civic body also microchipped more than 12,000 dogs and geo-mapped them for better tracking of sterilisation and vaccination records.The Supreme Court's August 22 order modified its earlier ruling from August 11. It clarified that stray dogs should be released only after sterilisation and vaccination, and only into the same areas from where they were picked up. Exceptions were made for rabid or overly aggressive dogs.The court directed that the Animal Birth Control (ABC) Rules be followed, ensuring humane population control. The earlier directive to capture all stray dogs in Delhi-NCR had faced opposition from animal rights activists, prompting the court to review and revise its stance to balance safety concerns with animal welfare principles.

## 'Lesson for Them': Kailash Vijayvargiya's Controversial Remark After Australian Cricketers Molested in Indore

As India hosts the ICC Women's Cricket World Cup 2025, a disturbing crime in Indore has shaken the sporting spirit. Two Australian women cricketers were allegedly molested by a biker near their hotel in full public view.The shocking incident has raised concerns over women's safety and questioned Madhya Pradesh's security preparedness. The matter further escalated after a controversial statement by state cabinet minister Kailash Vijayvargiya, which drew criticism from political leaders and activists alike.Police identified the accused as Aqeel alias Naitra, a 29-year-old habitual offender from Khajrana. He was arrested within hours after the complaint was filed. Authorities confirmed that the investigation is ongoing to ensure justice for the victims.The case has caused outrage among the global cricket community, especially since it occurred during a prestigious international event featuring top women athletes from around the world. The incident has overshadowed the excitement of the ongoing World Cup.Instead of focusing entirely on the police failure, Minister Kailash Vijayvargiya's remarks have triggered strong reactions. He suggested that the players should take the incident as a reminder to be more cautious while traveling."Whenever any player goes anywhere, even when we go out, we always inform at least one local person. I think this will remind the players that in the future, if we leave our venue, we should inform our security or local administration before leaving, as there is a huge craze for cricket players. Cricket is a sport like football in England. I have seen football players' clothes being torn. We were staying at the hotel and having coffee. So many young men came over. Someone was asking for autographs from a famous player. A girl kissed him, and his clothes got torn. He was a very famous football player."Vijayvargiya added, "Sometimes, players don't realise their popularity. Players are very popular, so they should be careful. This incident has happened; it's a lesson for everyone. It's a lesson for us and for the players as well."Speaking to the media later, the minister said, "They didn't inform anyone, they didn't tell anyone. But they will learn a lesson from this incident and stay cautious in the future."The minister's statement has been condemned by several political figures and women's rights activists. Critics accused him of shifting the blame onto the victims instead of addressing the failure in providing adequate safety measures.Senior Congress leader and former Union Minister Arun Yadav called the comments "disgusting and regressive." He said, "This incident exposes the state's failure to protect its guests. Kailash ji's remark reflects a disturbing mindset; instead of ensuring women's safety, the minister is blaming the victims."Yadav further added, "The Chief Minister himself heads the Home Ministry, and yet such incidents occur under his watch. This shows negligence and lack of accountability in the system." His response received strong support from party members and social media users.The controversy has also divided opinions within the cricket fraternity. Former Madhya Pradesh Cricket Association (MPCA) president Sanjay Jagdale said, "Look, it's not possible for everyone to have security at all times. If a player goes somewhere without informing anyone, how will anyone know? If such an incident occurs, no one can be held responsible. In such a situation, players also need to be vigilant."Kailash Vijayvargiya has previously drawn criticism for his remarks about women and morality. Earlier this year, he made controversial comments about Rahul and Priyanka Gandhi during a public gathering."We are people of an old culture. In our sisters' village, Jirapur, we don't even drink water. My father used to bring a pot of water from home. Our opposition leaders today are such that they kiss their young sisters in the middle of the crossroads. I want to ask you who among you kisses your young sisters or daughters in public? This is a lack of values. These are foreign values; these came about from being brought up abroad."During another event in Indore, Vijayvargiya stated, "I don't like girls who wear skimpy clothes. In the West, a woman wearing fewer clothes is considered beautiful. I don't agree with that. In India, we consider a girl beautiful when she dresses well, wears jewellery, and adorns herself gracefully."He also mentioned, "Sometimes girls come to take selfies with me. I tell them, 'Beta, come in proper clothes next time, then we'll take a photo.'" His comments again faced widespread criticism from women's groups and netizens.In 2022, during Hanuman Jayanti celebrations, he remarked, "I won't lie on Hanuman Jayanti, but girls these days wear such filthy clothes. We call women goddesses, but they don't appear that way. They look like Shurpanakha. God has given you a beautiful body; at least wear decent clothes. Teach your children values."Public Outrage and Political FalloutVijayvargiya's latest comment has reignited the debate about women's safety and the accountability of public officials. Several organizations have demanded an apology and urged the government to take strict action against offenders.The incident has not only embarrassed the state during an international tournament but also drawn global attention to India's ongoing struggle with women's

# SC Allows Centre To Examine Vodafone Idea's Plea Against DoT's AGR Demands

The Supreme Court on Monday permitted the Centre to consider telecom major Vodafone Idea Ltd's plea seeking quashing of the Department of Telecommunication's additional adjusted gross revenue (AGR) demands for the period up to 2016–17, observing the issue falls within the policy domain of the government. A bench comprising Chief Justice B R Gavai and Justice K Vinod Chandran passed the order while hearing a writ petition filed by Vodafone Idea challenging fresh AGR-related demands raised by the Department of Telecommunication (DoT). The company contended that these additional claims were unsustainable as the liabilities had already been crystallised by the apex court's 2019 judgment on AGR dues.During the hearing, Solicitor General Tushar Mehta, appearing for the Centre, informed the court that the government now holds 49 per cent equity in Vodafone Idea and that around 20 crore consumers depend on its services. He submitted that given these circumstances, the Centre was willing to examine the issues raised by the company to ensure consumer interests are safeguarded. The bench noted the petition has been filed seeking the quashing of additional AGR demands for 2016-17 and further directions to comprehensively reassess all dues."The solicitor general on instructions states that taking into consideration, the change in circumstances that is the Centre acquiring 49 percent equity and 20 crore customers utilising the service of the petitioner, the Union is willing to examine the issues raised by the petitioner (company)," the bench said."Taking into the consideration the status of the case now, the government has infused substantial equity into the company and that it will have direct bearing on 20 crores customers, we see no issue in the Union reconsidering the issue and taking appropriate steps," the CJI said in the order.The bench clarified that the issue fell under the policy domain of the Union and said, "There is no reason as to why that Union should be prevented from doing, with that view of the matter,



we dispose of the writ petition." Senior advocate Mukul Rohatgi, appearing for Vodafone Idea, argued that the DoT's additional demand of Rs 5,606 crore for FY 2016–17 was unsustainable since the dues had already been determined following the Supreme Court's 2019 verdict.The AGR represents the income figure used to calculate the licence fees and spectrum usage charges payable by telecom operators to the government. The dispute over AGR, particularly its inclusion of non-telecom income, led to massive liabilities on telecom operators, with Vodafone Idea and Bharti Airtel being among the hardest hit.


# Who is Justice Surya Kant, the Supreme Court Judge Recommended as Next CJI?

Justice Surya Kant is set to take over as the next Chief Justice of India (CJI) following Chief Justice Bhushan R. Gavai's recommendation naming him as his successor. Once the central government issues the formal notification, Justice Kant is expected to assume office on November 24 and continue till February 9, 2027.Chief Justice Gavai, while forwarding his recommendation, praised Justice Kant as "suited and competent in all aspects to take the helm," and noted that both shared a similar journey of perseverance and struggle. "Like me, Justice Kant also belongs to the class in society that has seen struggles at every stage in life, which makes me confident that he would be best suited to understand the pain and sufferings of those who need the judiciary to protect their rights," Gavai told Hindustan Times.Born on February 10, 1962, in Hisar, Haryana, Justice Surya Kant's story is one of dedication, hard work, and humility. He completed his graduation from Government Post Graduate College, Hisar, and earned his law degree from Maharishi Dayanand University, Rohtak, in 1984.Justice Kant began his legal practice at the Hisar District Court and soon moved to the Punjab and Haryana High Court in 1985. His expertise in constitutional, service, and civil law



quickly established his reputation. Over the years, he represented numerous prominent public institutions, including universities, banks, and state boards.At just 38 years old, he was appointed as the Advocate General of Haryana in 2000, becoming one of the youngest to hold the post. His performance earned him the title of Senior Advocate the following year, highlighting his rising stature in the legal fraternity. Justice Surya Kant was elevated as a Judge of the Punjab and Haryana High Court in January 2004. For over 14 years, he was known for his diligence, clarity of thought, and judgments that blended constitutional principles with a sense of social justice.In October 2018, he became the Chief Justice of the Himachal Pradesh High Court, a position he held until his elevation to the Supreme Court of India in May 2019.At the Supreme Court, Justice Kant has been part of several Constitution Benches and contributed to key rulings, including the 2023 judgment upholding the abrogation of Article 370. Over his tenure, he has participated in more than 1,000 judgments covering diverse issues in constitutional, human rights, and administrative law.Beyond the bench, Justice Kant has played a crucial role in improving access to justice. Since November 2024, he has been serving as the Chairman of the Supreme Court Legal Services Committee and the Visitor of the National University of Study and Research in Law, Ranchi.He has also been a two-term member of the National Legal Services Authority (NALSA) and maintains a long-standing association with the Indian Law Institute, contributing to legal education and reform.When Justice Surya Kant takes oath as the Chief Justice of India, he will make history as the first person from Haryana to lead the nation's judiciary. His elevation will also continue the seniority-based succession system followed under the Memorandum of Procedure (MoP) that guides judicial appointments.







# పృథ్వీ షా విధ్వంసం.. ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ!



టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వాలనే లక్ష్యంతో ఉన్న వెటరన్ బ్యాటర్ పృథ్వీ షా విధ్వంసకర ద్విశతకంతో చెలరేగాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీ 2025లో మహారాష్ట్రకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఈ మాజీ ముంబై బ్యాటర్.. చండీఘడ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో 141 బంతుల్లోనే డబుల్ సెంచరీ సాధించాడు. రంజీ ట్రోఫీ చరిత్రలోనే ఇది రెండో వేగవంతమైన ద్విశతకం. ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ రికార్డ్ రవిశాస్త్రి పేరిట ఉంది. 1984-85 సీజన్‌లో రవి శాస్త్రి 123 బంతుల్లోనే డబుల్ సెంచరీ సాధించాడు. తాజాగా పృథ్వీ షా 141 బంతుల్లో డబుల్ సెంచరీ సాధించి రెండో స్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో రాహుల్ సింగ్(143 బంతుల్లో) రికార్డ్‌ను పృథ్వీ షా బద్దలు కొట్టాడు. 72 మ్యాచ్‌ల్లో సెంచరీ పూర్తి చేసుకున్న పృథ్వీ షా.. మరో 71 బంతుల్లో డబుల్ సెంచరీ మార్క్ అందుకున్నాడు. రంజీలో ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డ్ రిషభ్ పంత్(48 బంతుల్లో) పేరిట ఉండగా.. రాజేశ్ బోరా(56), రియాన్ పరాగ్(56), రూబెన్ పాల్(60), రజత్ పటిదార్(68) పృథ్వీ షా కన్నా ముందున్నారు. రంజీల్లో మహారాష్ట్ర తరఫున ఇదే వేగవంతమైన సెంచరీ కావడం గమనార్హం. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో పృథ్వీ షాకు ఇది 14వ శతకం. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 8 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపర్చిన పృథ్వీ షా.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం దుమ్మురేపుతున్నాడు. తనదైన బ్యాటింగ్‌తో డబుల్ సెంచరీ దిశగా కొనసాగుతున్నాడు. పృథ్వీ షా విధ్వంసకర బ్యాటింగ్‌తొ మహారాష్ట్ర భారీ స్కోర్ దిశగా సాగుతోంది. రంజీ ట్రోఫీలో మహారాష్ట్ర తరఫున అరంగేట్ర ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన పృథ్వీ షా.. రెండో ఇన్నింగ్స్‌లో 75 పరుగులతో రాణించాడు. ఈ సీజన్ ప్రారంభానికి ముందే ముంబై నుంచి మహారాష్ట్రకు మారిన పృథ్వీ షా.. ముంబైతోనే జరిగిన వామప్ మ్యాచ్‌లో 181 పరుగులు చేశాడు. బుచ్చి బాబు టోర్నీలో తొలి మ్యాచ్‌లోనే 111 పరుగులు చేసాడు. తాజాగా మరో భారీ శతకంతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ సీజన్‌లో అతను ఇదే జోరు కొనసాగిస్తే.. అతి త్వరలోనే టీమిండియా తరఫున టెస్ట్ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చే అవకాశం లభిస్తోంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన మహారాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 313 పరుగులు చేసింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(116) సెంచరీతో రాణించగా.. సౌరభ్ నవలే(66) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. అనంతరం చండీఘడ్ 209 పరుగులకే ఆలౌటైంది. నిషంక్ బిర్లా(56), రమన్ బిష్ణోయ్(54)హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. అనంతరం మహారాష్ట్ర రెండో ఇన్నింగ్స్‌లో 41 ఓవర్లు ముగిసే సరికి 2 వికెట్లకు 285 పరుగులు చేసింది. క్రీజులో పృథ్వీ షా(200 బ్యాటింగ్)తో పాటు రుతురాజ్ గైక్వాడ్(6 బ్యాటింగ్) ఉన్నాడు.

# 2027 ప్రపంచ కప్.. రో-కో జోడీ ఫిక్స్: సన్నీ సంచలనం!

భారత క్రికెట్‌లో కీలక ఆటగాళ్లైన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇప్పటికే 2027 వన్డే ప్రపంచ కప్‌లో పోటీపడాలనే తమ ఉద్దేశాన్ని వ్యక్తం చేశారని.. భారత దిగ్గజం, మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ పేర్కొన్నారు. అంతే కాకుండా వారు ఇప్పటికీ అందుబాటులో ఉంటే వారి అనుభవం, స్థాయి కారణంగా వారిని స్వయంచాలకంగా ఎంపిక చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. సిడ్నీలో జరిగిన మూడో వన్డేలో భారత్ 9 తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించిన తర్వాత.. ఈ ఇద్దరు ఆటగాళ్ల నిర్ణయాన్ని సునీల్ గవాస్కర్ ఉదహరించారు. "రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలో ఈ పర్యటనకు అందుబాటులో ఉన్నట్లు తెలియగానే 2027 ప్రపంచ కప్ కోసం వారు ఉండాలనుకుంటున్నారని స్పష్టమైంది. ఇప్పటికీ, అప్పటికి మధ్య ఏం జరిగినా సరే.. వారు పరుగులు చేసినా చేయకపోయినా.. వారి సామర్థ్యం, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుంటే, వారు అందుబాటులో ఉంటే జట్టులో కచ్చితంగా ఉంటారు. ఈ రకమైన ఫామ్‌తో మీరు వారి పేర్లను నేరుగా దక్షిణాఫ్రికాలో జరిగే 2027 ప్రపంచ కప్ జట్టులో రాసుకోవచ్చు" అని గవాస్కర్ అన్నారు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో భారత సీనియర్ బ్యాటర్ల అద్భుత ప్రదర్శన తర్వాత సునీల్ గవాస్కర్ ఈ వ్యాఖ్యలు చేశారు. గత వారం వరుసగా రెండు డకౌట్ల తర్వాత విరాట్ కోహ్లీ అజేయంగా 74 పరుగులు చేసి 9 వికెట్ల విజయాన్ని నడిపించాడు. ఈ క్రమంలో ఈ ఇద్దరూ కలిసి 168 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పి వైట్‌వాష్‌ను తప్పించారు. రోహిత్ శర్మ అద్భుతమైన శతకంతో సిరీస్‌ను ముగించాడు. వారి ప్రదర్శన, ఆధిపత్యం ఒక కష్టమైన లక్ష్యాన్ని సులభమైన ముగింపుగా మార్చాయి. ఇది 2027 ప్రపంచ కప్‌లో వారి ఉనికి గురించి చర్చలను తిరిగి ప్రారంభించింది. సునీల్ గవాస్కర్ అభిప్రాయం గత కొన్ని వారాల విమర్శల నుంచి పూర్తిగా భిన్నంగా ఉంది. ఇక్కడ చాలా మంది ప్రధాన ఈవెంట్‌కు ముందు ఈ సీనియర్ ఆటగాళ్లను జాగ్రత్తగా నిర్వహించాలా వద్దా అనే దానిపై భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అయితే ఈ బ్యాటింగ్ దిగ్గజం ఎంపికను కేవలం అభిమానంతో కాకుండా, విశ్వసనీయమైన నాణ్యతకు కొలమానంగా అభివర్ణించారు. ఆటగాళ్లు అందుబాటులో, ఫిట్‌గా ఉంటే.. వారి స్థాయి అనేది అప్పుడప్పుడు వచ్చే ఫామ్ హెచ్చుతగ్గుల కంటే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

# బాలీవుడ్ క్రమశిక్షణారాహిత్యంపై పంచ్




ఒకరిని పొగడటం అంటే ఇంకొకరిని తిట్టడం కాదు! కానీ ఇక్కడ శ్రుతిహాసన్ దక్షిణాది చిత్రసీమ గురించి ప్రశంసలు కురిపించిన తీరు కచ్చితంగా హిందీ చిత్రసీమతో పోలికలు, లోపాలను బహిర్గతం చేసింది. దక్షిణాది పరిశ్రమలో ప్రతిదీ క్రమశిక్షణతో నడిపిస్తారు. ఇక్కడ సంస్కృతి సాంప్రదాయం గొప్పవి. కొబ్బరి కాయ కొట్టి, పూజలు పునస్కారాలతో సినిమాల ప్రారంభోత్సవాలు ఘనంగా చేస్తారు. సాంప్రదాయాలు ఆచారాలను నమ్ముతారు. ఇక్కడ వినయం గౌరవంలో తగ్గరు. సెట్లో నియమాలను అందరూ పాటిస్తారని హిందీ పరిశ్రమలో ఇలాంటివి చూడలేదు అని తెలిపారు. నిజానికి కొంత కాలంగా హిందీ చిత్రసీమలో క్రమశిక్షణా రాహిత్యం గురించి చాలా చర్చ సాగుతోంది. స్టార్లకు ఇష్టానుసారం ఆలస్యంగా సెట్స్ కి వచ్చే అలవాటు ఉంది. అభినవ్ కశ్యప్ లాంటి దర్శకుడు పదే పదే ఖాన్ ల త్రయం క్రమశిక్షణా రాహిత్యం గురించి విమర్శిస్తున్నారు. క్వీన్ కంగన రనౌత్ చాలా సందర్భాల్లో ఉత్తరాది అగ్ర హీరోల ఆధిపత్య ధోరణి, మనస్తత్వంపై చాలా చెణుకులే వేసారు. దక్షిణాది పరిశ్రమలో గౌరవం ఇచ్చి పుచ్చుకునే విధానం గురించి, వర్క్ కల్చర్ గురించి ప్రశంసలు కురిపించిన కంగన, ఉత్తరాది స్టార్ల క్రమశిక్షణా రాహిత్యాన్ని దెప్పి పొడిచింది. ఇటీవల అనురాగ్ కశ్యప్ సైతం ఉత్తరాది పరిశ్రమలో క్రమశిక్షణ- సరైన నడవడిక లేకపోవడం వల్ల సౌత్ కి వచ్చేశానని తెలిపారు. ప్రస్తుతం ఆయన ఇక్కడే నటిస్తూ, దర్శకుడిగాను కొనసాగుతున్నారు. ఇటీవల ఓ సినిమా మేకింగ్ విషయంలో తలమునకలుగా ఉన్నారు కశ్యప్. ప్రేమ.. పని... ఉద్యోగం గురించి నిజాయితీగా మాట్లాడితే సమాజం హర్షించదని కూడా శ్రుతి వ్యాఖ్యానించింది. నిజం మాట్లాడితే ఎదుటివారిని జనం వేలెత్తి చూపిస్తారని పేర్కొంది. తన కాస్మోటిక్ సర్జరీల గురించి నిజాయితీగా బహిరంగంగా మాట్లాడినందుకు జనం ఇలానేప్రవర్తిస్తారని అంది. బయట ఎవరో ఏదో అనుకుంటారని నన్ను నేను మార్చుకోలేను.. నాలాగే నేను ఉంటాను! అని తెలిపింది.

# మహారాజా బాలయ్య క్రేజీ అప్డేట్..!



నందమూరి బాలకృష్ణ అఖండ 2 తర్వాత గోపీచంద్ మలినేని డైరెక్షన్ లో సినిమా లాక్ చేసుకున్నాడు. జాత్ తో బాలీవుడ్ లో కూడా హిట్ అందుకున్న గోపీచంద్ ఈసారి బాలయ్యతో చేసే సినిమా పాన్ ఇండియా లెవెల్ లో ఉండేలా ప్లాన్ చేస్తున్నాడు. బాలకృష్ణ గోపీచంద్ ఈ కాంబినేషన్ ఆల్రెడీ వీర సిం హా రెడ్డి సినిమా చేశారు. ఆ సినిమా బాలయ్య ఫ్యాన్స్ కి మంచి మాస్ ట్రీట్ ఇచ్చింది. ఇన్నాళ్లు బాలయ్యతో ఊర మాస్ సినిమాలు కేవలం బోయపాటి శ్రీను మాత్రమే తీయగలడు అనుకున్న ఫ్యాన్స్ కి గోపీచంద్ సెకండ్ ఆప్షన్ అయ్యాడు. ఇక ఎన్.బి.కె 111 సినిమా కూడా గోపీచంద్ మార్క్ మూవీగా ఉంటూనే ఈసారి భారీ ప్లానింగ్ తో వస్తున్నారట. ఈ సినిమాను హిస్టారికల్ కథతో తెరకెక్కించబోతున్నారట. బాలయ్యతో హిస్టారికల్ సినిమా అంటే అది కచ్చితంగా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా కూడా నయనతారని ఎంపిక చేశారని తెలుస్తుంది. బాలయ్య నయనతార కాంబినేషన్ లో సింహా లాంటి సూపర్ హిట్ సినిమా వచ్చింది. సిం హా తో పాటు జై సిం హా, శ్రీరామ రాజ్యం సినిమాల్లో బాలకృష్ణ నయనతార కలిసి నటించారు. సీనియర్ హీరోలకు నయనతార పర్ఫెక్ట్ ఛాయిస్ అనిపించుకుంటున్న టైం లో బాలయ్యతో ఏకంగా 3 సినిమాలు చేసింది. ఆ తర్వాత నర్తనశాల అనే సినిమా చేయాలని అనుకోగా అది కాస్త మధ్యలో ఆగిపోయింది. ఇన్నాళ్లకు మళ్లీ బాలకృష్ణతో నయనతార ఈసారి హిస్టారికల్ మూవీతో రాబోతున్నారు. సినిమాలో బాలయ్య మహారాజుగా కనిపిస్తాడని టాక్. సో రాజుగా బాలకృష్ణ మహారాణిగా నయనతార ఫ్యాన్స్ ని అలరిస్తారని చెప్పొచ్చు. ఈ సినిమా కథ, కథనాలు బాలయ్యకు బాగా నచ్చేశాయని తెలుస్తుంది. అఖండ 2 ఈ డిసెంబర్ కి వస్తుండగా గోపీచంద్ సినిమా త్వరలోనే మొదలు పెట్టబోతున్నారని తెలుస్తుంది. ఇక ఈ సినిమాతో పాటు బాలయ్య ఆదిత్య 369 సీక్వెల్ గా ఆదిత్య 999 సినిమా కూడా ప్లానింగ్ ఉంది. కొంతకాలం గ్యాప్ తర్వాత మళ్లీ తెలుగులో వరుస సినిమాలు చేస్తుంది నయనతార. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి కాంబినేషన్ లో వస్తున్న మన శంకర వరప్రసాద్ సినిమాలో నటిస్తుంది అమ్మడు. ఇప్పుడు బాలయ్య 111 సినిమాకు ఫిక్స్ అయ్యింది. చూస్తుంటే మళ్లీ నయనతార టాలీవుడ్ లో మరోసారి తన ఫాం కొనసాగించేలా ఉంది. బాలయ్య, చిరంజీవితో పాటు నెక్స్ట్ నాగార్జున, వెంకటేష్ కూడా నయనతార తో సినిమా చేసే అవకాశాలు ఉన్నాయి.

# డ్యూడ్ ఓటీటీ హక్కులు వారికే.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ రూపురేఖలతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ప్రదీప్ రంగనాథన్ యూత్లో మంచి క్రేజ్ దక్కించుకున్నారు. ప్రదీప్ ను చూస్తే ఖచ్చితంగా ధనుష్ లాగే ఉన్నారు అని అభిమానులు కూడా కామెంట్లు చేసిన విషయం తెలిసిందే. ఇకపోతే విభిన్నమైన కథలతో యువతను టార్గెట్ గా చేసుకొని ప్రేక్షకుల ముందుకు వస్తున్న ప్రదీప్.. ఈమధ్య వరుస విజయాలను అందుకుంటూ భారీ పాపులారిటీ సొంతం చేసుకున్నారు. హీరోగానే కాకుండా దర్శకుడిగా కూడా ప్రేక్షకులను అలరించిన ఈయన లవ్ టుడే, డ్రాగన్ సినిమాలతో మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఇప్పుడు కీర్తిశ్వరన్ దర్శకత్వంలో ప్రేమలు మూవీతో హీరోయిన్ గా లైమ్ లైట్ లోకి వచ్చిన మమితా బైజు హీరోయిన్ గా.. ప్రదీప్ రంగనాథన్ హీరోగా వచ్చిన చిత్రం డ్యూడ్. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ తమిళ చిత్రం ఈనెల 17వ తేదీన థియేటర్లలోకి వచ్చింది. రూ.30 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమాలో శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. మొదట ఈ సినిమా కథ చాలా యావరేజ్ గా ఉంది అంటూ వార్తలు వచ్చినా కాలక్రమేనా యువతను బాగా అట్రాక్ట్ చేయడంతో 100 కోట్ల క్లబ్లో చేరి సంచలనం సృష్టించింది. ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే 30 కోట్ల బడ్జెట్తో తెరకెక్కిన ఈ సినిమా ఓటీటీ హక్కులు ఏకంగా 25 కోట్లు పలకడం గమనార్హం. ప్రముఖ ఓటీటీ ప్లాట్ఫామ్ నెట్ ఫ్లిక్స్ ఈ సినిమా ఓటీటీ హక్కులను దక్కించుకుంది. మరి స్ట్రీమింగ్ కి ఎప్పుడు వస్తుంది? అనే విషయానికి వస్తే నవంబర్ 14వ తేదీన ఈ సినిమాను నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. అందులో భాగంగానే తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ చేయాలని నెట్ ఫ్లిక్స్ నిర్వాహకులు ప్లాన్ చేస్తున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే నెల తిరగకుండానే ఈ డ్యూడ్ మూవీ ఓటీటీ లోకి రాబోతోంది అని చెప్పవచ్చు. కానీ దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. డ్యూడ్ సినిమా స్టోరీ విషయానికి వస్తే.. హీరో తన మేనమామ కూతుర్ని ప్రేమిస్తాడు. పెళ్లి చేసుకోవాలని కూడా అనుకుంటాడు. కానీ ఆ అమ్మాయి వేరొకరిని ప్రేమించినట్టు తెలుస్తుంది. అతడి కారణంగానే గర్భవతి కూడా అవుతుంది. అధికారికంగా వాళ్ళిద్దరూ ఒక్కటవ్వాలనుకుంటారు. అలాంటి సమయంలో హీరో ఏం చేశాడు?. అసలు పెళ్లి చేసుకోవాలనుకున్న మేనమామ కూతురు గర్భవతి అయిందని తెలిసాక హీరో పరిస్థితి ఏంటి? మేనమామ కూతురు తాను ప్రేమించిన అబ్బాయిని పెళ్లి చేసుకుందా? లేక హీరోనే పెళ్లి చేసుకుందా? ఇలా పలు విషయాలు తెలియాలి అంటే సినిమా చూడాల్సిందేప్రదీప్ రంగనాథన్ సినిమాలు విషయానికొస్తే ప్రస్తుతం ఈయన విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలో కృతి శెట్టి హీరోయిన్గా నటిస్తోంది. ఇక నవంబర్ లో విడుదల కాబోతున్న ఈ సినిమా ప్రదీప్ కి ఎలాంటి సక్సెస్ అందిస్తుందో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM